కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
విలేఖరులు కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 298 విశాఖపట్నం, 14 సెప్టెంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా "జగనన్న ఆరోగ్య సురక్ష"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వచ్చే నెల 15 నుండి ప్రభుత్వం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుదవారం ఉదయం తాడేపల్లి లోని సిఎం క్యాంప్ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య, విద్యా శాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, ఈ కార్యక్రమ నిర్వహణకు శాఖల వారీగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో

(మిగతా 2లో)

## రాజ్యసభ విప్‌గా మళ్లీ జీవీఎల్



**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతాపార్టీ తరపున రాజ్యసభలో దక్షిణాది రాష్ట్రాల విప్‌గా జీవీఎల్ నరసింహారావును పునర్నియమించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన రాజ్యసభ సభ్యులు ఈ విప్‌కు లోబడి పనిచేయవలసి ఉంటుంది. సీఎం రమేష్, డాక్టర్ కె.లక్ష్మణ్ కూడా ఈ పరిధిలో ఉంటారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు, ఎంపీలు జీవీఎల్ నరసింహా రావును అభినందించారు. సమర్థవంతమైన నాయకుడిగా పార్టీ ఆయనను గుర్తించినందునే ఈ పదవిలో మళ్లీ ఆయనను నియమించి నట్లుగా వారు వ్యాఖ్యానించారు.

## వారం వరకు కస్టడీ లేదు : సీఐడీకి చెప్పిన హైకోర్టు

ఏపీలో స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో అరెస్టు అయి రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. తనను అరెస్టు చేయడం అక్రమమని, రిమాండ్ రిపోర్టు కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. దీంతో స్పందించిన హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది.

స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఇవాళ విచారణ జరగాల్సి ఉంది. ఈ లోపు హైకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో జస్టిస్ శ్రీనివాసరెడ్డి ధర్మాసనం విచారణ ప్రారంభించింది. అయితే దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు సీఐడీ తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి సమయం కోరారు. దీంతో ఈ కేసు విచారణ వారం రోజుల పాటు వాయిదా పడింది.



చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణ సందర్భంగా హైకోర్టులో ఆయన లాయర్లు కస్టడీ పిటిషన్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు. విజయవాడ ఏసీబీ కోర్టులో కస్టడీ పిటిషన్ పై ఇవాళ విచారణ జరగకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదే సమయంలో సీఐడీ న్యాయవాదులు కూడా సమయం కోరడంతో హైకోర్టు వారం రోజుల పాటు విజయవాడ ఏసీబీ కోర్టు చంద్రబాబు

(మిగతా 2లో)

## సెప్టెంబరు 30 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరో పథకానికి శ్రీకారం చుట్టింది. జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ఈ నెల 30వ తేదీ నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనుంది. రాష్ట్రంలోని పేదలందరికీ కుటుంబ సంక్షేమం, ఆరోగ్య భరోసా కల్పించడంలో భాగంగా ఈ పథకాన్ని చేపట్టనుంది.

వార్డు/గ్రామ వలంటీర్లు, ఎఎన్ఎంలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ వెళ్తారు. ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తిస్తారు. ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్న వారి కోసం గ్రామాలు, వార్డుల్లోనే హెల్త్ క్యాంపులను నిర్వహిస్తారు. వైద్య సేవలను అందిస్తారు. దీర్ఘకాలిక అనారోగ్యానికి గురైన వారికి ఆసుపత్రులకూ సిఫార్సు చేస్తారు.

ఈ వైద్య శిబిరాలన్నీ కూడా ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, సంబంధిత మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఇద్దరు డాక్టర్ల పర్యవేక్షణలో కొనసాగుతాయి. రోగులకు అక్కడికక్కడే చికిత్స అందిస్తారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్



ఆస్పత్రుల నుంచి ఒక స్పెషలిస్టు డాక్టర్ సైతం ఈ హెల్త్ క్యాంప్‌లకు హాజరవుతారు.

వైద్య శిబిరం వద్ద 105 రకాల మందులు, అన్ని రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉంచడానికి జగన్ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ప్రజల

(మిగతా 2లో)

## వినాయక చవితి పండుగకు పందిరి, మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొంది, ఈ క్రింద తెలిపిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ప్రజలకు సూచించారు. వినాయక "విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు,మండపాలు" ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

వినాయక "విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందవలెను. ప్రైవేట్ లేదా పంచాయతీ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదల చిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారితోపాటు చుట్టు పక్కల నివసించే వారి సమ్మతి కుడా అవసరం.ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారు సూచించిన నియమ నిబంధనలకు అను గుణంగా వినాయక చవితి పందిళ్ళు,మండపాలు వద్ద ఇసుక నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి. విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రతలు వహించాలి. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. పందిళ్ళు, మండపాలు వద్ద శబ్దకాలుష్య క్రమబద్దీకరణ, నియంత్రణ నింబంధనలు- 2000 ప్రకారం రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55, రాత్రి 45 డెసిబల్స్ కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను. రాత్రి సమయాలలో

(మిగతా 2లో)

## బ్యాంకులకు ఆర్బీఐ కఠినమైన ఆదేశాలు



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెూమ్ లోన్ కస్టమర్లకు పెద్ద ఊరట ఇచ్చింది. ఇప్పుడు హెూమ్ లోన్‌ని తిరిగి చెల్లించిన తర్వాత మీరు మీ రిజిస్ట్రీ పేపర్‌ను 30 రోజులలోపు తిరిగి పొందుతారు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. 30 రోజుల లోపు బ్యాంకు రిజిస్ట్రీ పేపర్లను ఖాతాదారులకు తిరిగి ఇవ్వకపోతే, బ్యాంకు ప్రతిరోజు రూ. 5000 చొప్పున జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఆర్బీఐ పేర్కొంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆస్తి పత్రాలను తిరిగి ఇవ్వడానికి నిబంధనలను జారీ చేయడం ద్వారా బ్యాంకులకు స్పష్టం చేసింది. ఇప్పటి వరకు రుణం పూర్తయి నా రిజిస్ట్రీ పేపర్ల కోసం ప్రజలు తిరుగుతూ బ్యాంకుల ప్రక్రియ కారణంగా అనేక సార్లు తిరగాల్సిన దుస్థితి వచ్చేది.

**పత్రాలు బ్యాంకు శాఖలో ఉండాలి**

రిజర్వ్ బ్యాంక్ నిర్ణయంతో గృహ రుణం చెల్లించిన ఖాతాదారులకు ఎంతో ఉపశమనం కలుగనుంది. వారి ఆస్తి పత్రాలు 30 రోజులలోపు రుణం తీసుకున్న శాఖలో అందుబాటులో ఉండాలి. కస్టమర్ల సౌకర్యార్థం ఆర్‌బీఐ 30 రోజుల కాలపరిమితి ని నిర్ణయించింది.

**బ్యాంకు నష్టాన్ని భర్తీ చేయాలి**

గృహ రుణ ఖాతాదారుడి ఆస్తి పత్రాలు పోగొట్టుకున్నా లేదా పత్రాలు పాడైపోయినా బ్యాంకులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. బ్యాంకులకు ఆదేశాలు

(మిగతా 2లో)

## జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులు , గుత్తేదారులని ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లాలోని జగనన్న కాలనీ లేఅవుట్ల ఇళ్ల నిర్మాణంపై వెబెక్స్ ద్వారా జిల్లాలోని ఎస్ఈ లు , డీఈలు, ఏఈలు , జివిఎంసి , అన్ని మండలాల ఎంపిడిఓలు , గుత్తేదారులతో తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో సకాలంలో ఇళ్ల నిర్మాణం జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సమీక్షలో పాల్గొన్న అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ గుత్తేదారు వారీగా సమీక్ష నిర్వహించారు. బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న గృహాలన్నీ బేస్మెంట్ స్థాయికి తీసుకు రావాలన్నారు. బేస్మెంట్ లెవెల్ అంతకన్నా ఎక్కువ స్థాయిలో ఉన్న గృహాలన్నీ రూఫ్ క్యాస్టింగ్ స్థాయికి తీసుకురావాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి స్టేజి అప్డేషన్ చేయాలన్నారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికి బ్యాంక్ అకౌంట్ లు ఓపెన్ చేయాలని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంట్ లను లేఅవుట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేసేలా చూడాలని, సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేబర్ సమస్య లేకుండా చూడాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సోక్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు . కాలనీ ముఖ ద్వారా ఆర్చ్ ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. స్టేజ్ అప్డేట్ ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు. నిర్మాణ సమయంలో కాలనీల్లో కరంట్ కొరత లేకుండా చూడాలని ఈపిడిసిఎల్ ఎస్.ఈ ని ఆదేశించారు . క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించి పనిచేయాలన్నారు.

ఈ వెబెక్స్ సమావేశంలో జివిఎంసి కమీషనర్ సిఎం సాయి కాంత్ వర్మ , హెూసింగ్ పిడి శ్రీనివాసరావు, వి.ఎం.అర్.డి.ఎ అధికారులు , ఈపీడీసీఎల్ , మండల పరిధిలోని ఎంపీడీఓ లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లపై కేంద్రం సంచలనం నిర్ణయం..!



**న్యూఢిల్లీ:** ఇంకొద్దిరోజుల్లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఆరంభం కాబోతోన్నాయి. వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఈ పార్లమెంట్ సమావేశాలు నాంది పలికే అవకాశాలు ఉన్నాయి. ఓటర్లను ఆకట్టుకునే దిశగా కేంద్రం ఈ సమావేశాల్లో కొన్ని కీలక నిర్ణయాలు, బిల్లులను ప్రవేశపెడుతుం దనే ప్రచారం జోరుగా సాగుతోంది.

ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు అంటే అయిదు రోజుల పాటు పార్ల మెంట్ ఉభయ సభలను ప్రత్యేకంగా సమావేశ పర్చనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఇదివరకే వెల్లడించారు. అసెంబ్లీ, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం లేదా, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.

ఈ పరిణామాల మధ్య కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. ఎన్నికల జోష్‌ను మరింత పెంచేలా ఉందా నిర్ణయం. దేశవ్యాప్తంగా 75 లక్షల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ కనెక్షన్లను ఉచితంగా మంజూరు చేయనుంది. వచ్చే మూడు సంవత్సరాల కాలంలో అంటే 2026 నాటికి ఈ 75 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్ల జారీ ప్రక్రియను పూర్తి చేయనుంది.

సంవత్సరానికి 25 లక్షలు చొప్పున గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేస్తుంది. ప్రధానమంత్రి ఉజ్జీవన్ పథకం కింద వాటిని కేటాయిస్తుంది. ఈ మేరకు దేశ రాజధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఏర్పాటైన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త గ్యాస్ కనెక్షన్ల కోసం 1,650 కోట్ల రూపాయలు వ్యయం అవుతాయని అంచనా వేసింది.

దీనికి

(మిగతా 2లో)

## పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** 28వార్డులలో 4 వరోజు గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గం 28వార్డు ఊటగెడ్డ సచివాలయం పరిధి దమ్మ వారి వీధి నుండి పితాని దిబ్బ, న్యూ పితానిదిబ్బ, పాత జైలు రోడ్డు ప్రాంతాల్లో విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

28వ వైసీపీ వార్డు ఇంచార్జి పల్లా దుర్గారావు గారితో 4 వరోజు బుధవారం కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవనీయులు విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న 2024ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, 28వార్డు వైసీపీ ముక్య నాయకులు జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో అడుగుపెట్టనున్న ఇన్ఫోసిస్ : అమర్నాథ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఐటి దిగ్గజసంస్థ ఇన్ఫోసిస్ అతి త్వరలోనే విశాఖలో తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ కంపెనీకి సంబంధించిన అధికారులు బుధవారం విశాఖ నగరానికి చేరుకున్నారు. ఐ.టి సెజ్‌హిల్ నెంబర్ 2లో మూడు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేయనున్న ఇన్ఫోసిస్ కార్యాలయ ప్రాంగణాన్ని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి గుడివాడఅమర్నాథ్ పరిశీలించారు. వీరితోపాటు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందిన మౌలిక సదుపాయాల విభాగం వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ నీలాద్రి ప్రసాద్ మిశ్రా, మౌలిక సదుపాయాల అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ దేశాయ్, మౌలిక సదుపాయాల రీజినల్ హెడ్ కులకర్ణి, జయచంద్రన్, వెంకటేష్ తదితరులు కార్యాలయ భవన పరిశీలనలో పాల్గొన్నారు. సుమారు 65 నుంచి 70 వేల ఎస్.ఎఫ్.టి. కలిగిన ఈ భవనంలో కార్యకలా పాలు త్వరలోనే ప్రారంభిస్తార న్నారు. ఇన్ఫోసిస్ కంపెనీ కార్యకలా పాలకు అవసర మైన సహాయ సహకారాలు అందిస్తామని వై.వి.సుబ్బారెడ్డి, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, హామీ ఇచ్చారు. ఈ కంపెనీ ప్రారంభోత్సవానికి సంబంధించితేదీలను త్వరలోనే ప్రకటిస్తామని వారు తెలియజేశారు.

## చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెదేపా రిలే నిరాహార దీక్షలు

### బాబుతో మేమున్నాం సంతకాల సేకరణ






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం చోడవరం రోడ్డులో టీడీపీ రిలే నిరాహారదీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా తొలుత తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పీలా సత్యనారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ నేత మల్ల సురేంద్ర, కశింకోట తెదేపా నాయకుడు కాయల మురళి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాబుతో మేమున్నామని నిరాహార దీక్షలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో నినాదించారు. రాష్ట్రంలో వైకాపా గుండా రాజ్యం నడుస్తుంది. ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ వైకాపా నిరంకుశ పాలనపై పోరాటాంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో రిలే నిరాహారదీక్షలకు జనసేన పార్టీ నాయకులు థాంక్యూ బావ అని తెలిపారు. ఆటో డ్రైవర్లు, విద్యార్థులు మహిళలు బాబుతోనే మేము ఉంటామని సంతకాలు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలారపు త్రినాధ, సబ్బవరపు గణేష్, కర్రీ బాబీ, మహిళా నాయకురాలు కొణతాల రత్నకుమారి, ప్రసన్నకుమారి అనకాపల్లి కసింకోట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్ట్ కి నిరసనగా రిలే నిరాహార దీక్ష




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇంచార్జి ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రారంభమైన ఈ దీక్షల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమ నేత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తీసుకుంటుందని వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని నినాదాలు చేశారు. సాయంత్రం నిమ్మరసంతో తీసుకుని ఈ దీక్షను విరమించారు.ఈ నిరాహారదీక్షలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, రాజన రమేష్ కుమార్, పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు కోలుకులూరి విజయ బాబు, జిల్లా కార్యదర్శి ఆర్.ఎస్ నాగేశ్వరరావు, నాలుగు మండలపార్టీ అధ్యక్షులు యిత్తంశెట్టి రాజు, వసంతవాడ దిన్ బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, దొడ్డి శ్రీను, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గొన్నాబత్తుల నాగేశ్వరరావు (శేషు), సెక్రటరీలు ఆడారి రమణబాబు, తెలుగు రైతు అధ్యక్షులు కొటారు సాంబ, కౌన్సిలర్ క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బోద్దపు శ్రీనివాస రావు, వీర రాజశేఖర్,ఏటికొప్పాక మాజీ సర్పంచ్ కాండ్రకోట చిరంజీవి, యూత్ అధ్యక్షుడు నమ్మి రమణ, పెయ్యల రామకృష్ణ, ఎస్ రమణ బాబు, పండూరి శ్రీను ఎల్లపు శ్రీను, సాగర్ హుస్సేన్, దుప్పట్ల శంకర్రావు, గుర్రాల రాము, కోన హరికృష్ణ, దంట్ల వెంకటస్వామి, బొద్దపు అశోక్ ఎస్ శ్రీను, సుబ్బయ్య నాయుడు, బి చిన్నారావు, కరణం రవి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన జనసేన నేత పరుచూరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు బుధవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పీలా గోవింద్ ఆధ్వర్యంలో అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నిర్వహించిన శాంతియుత రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పంచాంగం

గురువారం 14-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : బ. అమావాస్య తె. 03.21
నక్షత్రం : పుబ్బ రా. 04.43
వర్జ్యం : ఉ. 11.00 ల 12.46

## పిఠాపురం కోలనీలో నా భూమి నా దేశం



**పిఠాపురం కోలనీ, (విశాఖ సమాచారమ్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వతంత్ర అమృత్సవాల సమయంలో సంకల్పించిన నా భూమి నాదేశం, కార్యక్రమం దేశ వ్యాప్తంగా భారతదేశాన్ని కాపాడిన సమర సమరయోధుల స్ఫూర్తిని తెలియజేస్తూ ప్రతి మండలంలో గ్రామాల నుండి జన్మభూమి మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహించడం, ఆ ప్రాంత పేర్లతో స్థూపాన్ని ఏర్పాటు చేయమని పిలుపు నివ్వగా బుధవారం మద్దిలపాలెంలోని పిఠాపురం కోలనీ నందు బిజెపి పార్టీ నాయకులంతా జన్మభూమి మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, ఇతర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజన్ ఉన్న నాయకులు చంద్రబాబు: అనిత



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గంలో బుధవారం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు అయినటువంటి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. మన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ పేరు చెప్పి అక్రమ అరెస్ట్ చేయించారని దీనికి నిరసనగా ఈ రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని ఆయన ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు చేసిన కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఈరోజు యువత ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని ఆంధ్రప్రదేశ్లో ఈమాత్రమైన కంప్యూటర్లు లాప్టాప్ లు పట్టుకుని యువత ఉద్యోగుల వైపు పరుగులు తీస్తున్నారు అంటే ఆయనే కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నక్కపల్లి నుంచి కొప్పిశెట్టి వెంకటేష్ కోటఉరట్ల నుంచి లాలం కాశి నాయుడు, ఎస్ రాయవరం నుంచిఏజెర్ల వినోద్ రాజు, అబద్ధం, జానకి శ్రీను మరియు పాయకరావుపేట నుంచి పెదిరెడ్డి చిట్టిబాబు తదితర నాయకులందరూ ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. మన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని చెప్పి ఈ నిరాహార దీక్ష సందర్భంగా తెలిపారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా "జగనన్న ఆరోగ్య సురక్ష"

వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు సెప్టెంబరు 15 నుండి వాలంటీర్ల ఇంటింటి ప్రచారము, 16 నుండి ఏ.ఎన్.ఎం./సి.హెచ్.ఓ.ల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి అవసరమైన శిక్షణను, ప్రచారం సామాగ్రిని, టెస్టింగ్ కిట్లను, ఔషధాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని అన్నారు.ఆరోగ్య సింబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీరకాలిక వ్యాధులు, బాలింతలు, గర్భిణీలు, తగిన బరువు లేని పిల్లలు, కుష్టు, క్షయ, సంక్రమంచని, సంక్రమించే వ్యాధులతో బాదపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. సెప్టెంబరు 30 నుండి ప్రతి మండలంలో రోజుకి కనీసం ఒక వైద్య శిభిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నున్న 685 మండలాల్లో ప్రణాళికా బద్దంగా ఈ శిభిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొదించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఈ శిభిరాల్లో సాధారణ వైద్యులతో పాటు గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థో తదితర విబాగాల వైద్య నిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటు వంటి విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్, జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ , డిఎం అండ్ హెచ్ ఓ, డీఈవో తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### వారం వరకు కస్టడీ లేదు : సీఐడీకి చెప్పిన హైకోర్టు

కస్టడీ పిటిషన్ పై తదుపరి విచారణ జరపకుండా ఆదేశాలు జారీ చేసింది.

అంతకుముందు చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లో తనను ఈ కేసులో అరెస్టు చేయడం, రిమాండ్ కు పంపడం అక్రమమని లాయర్లు వాదించారు. అలాగే ప్రజాప్రతినిధులకు ఈ కేసు వర్తించదని, ఇందులో సెక్షన్ 17ఏ ప్రకారం గవర్నర్ అనుమతి లేకుండా అరెస్టు కూడా చెల్లదని తెలిపారు. దీనిపై సీఐడీ వెంటనే స్పందించేందుకు ముందుకు రాలేదు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలని కోరింది. దీంతో హైకోర్టు కూడా చేసేది లేక విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. దీంతో వచ్చే సోమవారం వరకూ అంటే 19వ తేదీ వరకూ చంద్రబాబు జైల్లోనే ఉండబోతున్నారు.

### సెప్టెంబరు 30 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష

ఆరోగ్య సమస్యల గురించి తెలుసు కోవడానికి ఈ నెల 15 వ తేదీ నుంచి వలంటీర్లు, 16వ తేదీ నుంచి ఎఎన్ఎంలు తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లాల్సి ఉంటుంది.

ఈ పథకంపై తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే బ్రోచర్‌ను విడుదల చేశారు. జగనన్న సురక్ష తరహాలోనే ఈ ఆరోగ్య సురక్షని కూడా చేపట్టాలని ఆదేశించారు. సురక్ష తరహాలో ప్రతి ఇంటికి వెళ్లి, వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.

హెల్త్ క్యాంపుల్లో వైద్య పరీక్షలు చేయడంతో పాటు, మందులు, కళ్లద్దాలను సైతం అప్పటికప్పుడు వారికి అందజేయాలని జగన్ ఆదేశించారు. గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, దాన్ని మ్యాపింగ్ చేసి, ఆ గ్రామంలో ఏ సమస్యలున్నాయన్నది తెలుసుకుని ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరించాలని చెప్పారు.

ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో ఎవరికి ఎలాంటి వైద్య పరీక్షలు/చికిత్సను అందజేయాలి?, ఎలాంటి మందులు కావాలనేది తెలుసుకోవాలని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని జగన్ పేర్కొన్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించడం తమ ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.

### వినాయక చవితి పండుగకు పందిరి, మండపాలు ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

పందిళ్ళు/ మండపాలలో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. మండపం వద్ద నిర్వాహకులు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా పోలీసు వారి విజ్ఞప్తి.వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన రాకపోకలకు ఆటంకంగా ఉండకూడదు. వినాయక పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదు. ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాలు, రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు. ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు అనగా డి.జే. మొదలుగునవి ఉపయోగించరాదు.

పందిళ్ళ వద్ద, నిమజ్జనం ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. ఈ నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనంకు కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గము లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించవలెను. నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్న పిల్లలను తీసుకెళ్లకూడదని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పోలీసు వారి విజ్ఞప్తి. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. ఈ సమయంలో మందు గుండు సామాగ్రిని ఉపయోగించరాదు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది.పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా పై నియమ నిబంధనలు సూచించామని వాటిని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, ప్రజలకు సూచించారు.

### బ్యాంకులకు ఆర్బీఐ కఠినమైన ఆదేశాలు

జారీ చేస్తూ, అటువంటి పరిస్థితిలో ఖాతాదారుల నష్టాన్ని బ్యాంకులు భర్తీ చేయవలసి ఉంటుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. డాక్యుమెంట్లు పోతే వచ్చే 30 రోజుల్లోగా బ్యాంకులు కొత్త డాక్యుమెంట్లను సిద్ధం చేసి రుణాలను ఖాతాదారులకు తిరిగి ఇచ్చేయాలని ఆర్బీఐ బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది.

**రోజుకు రూ.5000 జరిమానా**

ఏ ఖాతాదారుడి పత్రాలను తిరిగి ఇవ్వడంలో జాప్యం చేయవద్దని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులను కోరింది. ఏదైనా బ్యాంకు ఇలా చేస్తే ప్రతి 5000 రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవానికి, రుణాన్ని తిరిగి చెల్లించిన తర్వాత కూడా, కస్టమర్ తన ఆస్తి కాగితాలను సులభంగా పొందలేకపోయాడని చాలా ఫిర్యాదులు అందుతున్నాయి. అందువల్ల బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీలకు రిజర్వ్ బ్యాంక్ ఈ సూచనలను జారీ చేసింది. అయితే హోమ్ లోన్ తీసుకున్న వినియోగదారులు లోన్ ఈఎంఐలు పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా ఇంటి పత్రాలు రావడంలో ఆలస్యం అవుతున్నట్లు ఫిర్యాదులు అందినట్లు ఆర్బీఐ తెలిపింది. వారి పత్రాల కోసం బ్యాంకుల చుట్టూ ప్రతి రోజు తిరగాల్సి వస్తోందని, దీని వల్ల వారి సమయం వృధా కావడంతో పాటు కొంత ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ నిర్ణయం తీసుకుంది.

### ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లపై కేంద్రం సంచలనం నిర్ణయం..!

సంబంధించిన ప్రతిపాదనలపై ఆమోదం తెలిపింది. దీనితో ఉజ్జీవన్ పథకం కింద మంజూరయిన ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 10.35 కోట్లకు చేరుకుంటుంది. కాగా రూ.7,210 కోట్ల రూపాయలతో ఈ-కోర్టుల ప్రాజెక్ట్ ఫేజ్ 3కీ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆన్‌లైన్, పేపర్‌లెస్ కోర్టులను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో దీన్ని చేపట్టింది కేంద్రం.

# విశాఖ సమాచారమ్

గురువారం 14-09-2023


## నాన్న

"నాన్న" అనే ఈ రెండు అక్షరాల పదం విలువ ఇప్పుడు మనకి తెలియదు.

నాన్న చనిపోయాక తనని స్మశానానికి తీసుకెళ్ళే దార్లో...

ఒక చోట నాన్న బాడీని నేలపై ఉంచి కొడుకుని తండ్రి చెవులో 'నాన్న.. నాన్న.. నాన్న' అని మూడు సార్లు పిలవమంటారు.

కొడుకు రెండు సార్లు బాగానే పిలుస్తాడు..!

మూడోసారి మాట రాదు. గుండెలో బాధ, గొంతులో తెలియని నొప్పి , కళ్ళల్లో నీళ్ళు.

ఎందుకంటే...ఆ కొడుకు తండ్రితో నాన్న అని పిలిచేది అదే ఆఖరిసారి.

ఇంకెప్పుడు వాడు నాన్నతో నాన్న అని అనలేడు.!

ఆ పిలుపు తనకి జస్ట్ హాఫ్ సెకండ్ మాత్రమే పట్టింది...!

కానీ ఆ హాఫ్ సెకండ్‌లో వాడికి మొత్తం కళ్ళముందు కనిపించేది..మాత్రం...

"మనం స్కూల్ లో ఫ్యాన్ కింద కూర్చుని చదువుకోవడం కోసం నాన్న ఎండలో నిలబడి కష్టపడి చేసిన పని కనిపిస్తుంది!

మనకి కొద్దిగా జ్వరం వస్తే అల్లాడిపోయే నాన్న తనకి ఎంత పెద్ద దెబ్బ తగిలినా కూడా హాస్పిటల్ కి వెళ్ళకుండా మన ఫ్యూచర్ కోసం దాచిన డబ్బులు కనిపిస్తాయి.

చివరగా ఎవరైనా 'నువ్వు ఏం సంపాదించావురా?' అని నాన్న ని అడిగేతే...'నా ఆస్తి నా కొడుకురా!' అని నాన్న గర్వంగా చెప్పింది కనిపిస్తుంది!"

ఇవ్వన్నీ కనిపించిప్పుడు నాన్న ని గట్టిగా హత్తుకుని "నాన్న నాన్న నాన్న నాన్న నాన్న నాన్న" అని పిలవాలని అనిపిస్తుంది.

కాని...అప్పుడు నాన్న ఈ భూమి నుండి చాలా దూరంగా... అందనంత దూరంగా వెళ్ళిపోయి ఉంటాడు.

సన్ ఆఫ్ నాన్న ఉన్నప్పుడే తనని "నాన్న" అని ప్రేమగా పిలుద్దాం.

నాన్న పోయాక ఆయన ఫోటో దగ్గర కూర్చుని బాధపడే బదులు.

నాన్న ఉన్నపుడే తనతో రోజూ కొంత టైం గడుపుదాం!

ఆయన పోయాక ఎఫ్‌బిలో " మై డాడ్ ఈజ్ మై హీరో" అనే పోస్టులు పెట్టే బదులు... నాన్న ఉన్నప్పుడే నాన్న తో "నాన్న యూ ఆర్ మై హీరో" అని చెప్పుదాం.

అంత గొప్ప "నాన్న"అనే పదాన్ని కించపరచకండి.

"తన జీవితాన్ని ఖర్చుపెట్టి మన జీవితాన్ని నిర్మించే పిచ్చోడు నాన్న!

మారండి మారటానికి ప్రయత్నించండి! మన తల్లి-తండ్రులను సుఖఃసంతోషాలతో ఉండేలాగా చేద్దాము!

రేపటి తరానికి బతుకు, భద్రతలతోపాటు భారతీయత కూడా నేర్పండి.

## దేశానికి అండ రైతులు, రైతులకు అండ సమాజం: ఆడారి కిషోర్ కుమార్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశానికి అండగా రైతులు నిలబడు తున్నారని, వారికి అండగా సమాజం నిలబడాలి అని మిషన్ కర్షక దేవోభవ ప్రాజెక్ట్ జాతీయ చైర్మన్ ఆడారి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అనకాపల్లి లోని సర్వేపల్లి రాధాకృష్ణన్ జూనియర్ కాలేజి లో 47వ రోజు కర్షక దేవోభవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రైతు కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థుల తో మాట్లాడి వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అందరికీ తెలియ చేశారు.

దేశానికి ఆహారాన్ని ఇస్తున్న రైతులకు సమాజంలో తగిన గౌరవం లభించాలి అని ఈ మిషన్ మొదలు పెట్టామన్నారు. గతంలో 400 రోజుల పాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి రికార్డులు సైతం సాధించామన్నారు. ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు రైతులు పడుతున్న శ్రమకు తగిన ప్రతిఫలం లభించడం కోసం మనం అందరూ అండగా నిలబడాలని కోరారు.

గత 47 రోజులుగా స్కూళ్లు, కాలేజీలు, అపార్ట్మెంట్లు తిరుగుతూ అందరిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. వారాంతంలో నేరుగా రైతులతో కలిసి మాట్లాడుతున్నామన్నారు.

రైతులకు మంచి విత్తన సదుపాయం జరగాలని, పంటకు తగిన గిట్టుబాటు ధర లభించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇతర వ్యవస్థల్లో తగిన గౌరవం లభించాలి అనే సంకల్పంతో ఈ ఉద్యమం మొదలు పెట్టామన్నారు.ఈ ఉద్యమంలో తమకు సహకరించాలని కోరారు. అనంతరం కాలేజ్ ప్రిన్సిపల్ కొరుబిల్లి నాయుడు, జితేంద్ర, అనిత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి రైతు దేవో భవ, కర్షక దేవోభవ నినాదాలు చేశారు.

## ఈ నెల 15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష -ఇంటింటి సర్వే



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష (జేఏఎస్) కార్యక్రమాన్ని అమలుచేయనుందని.. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని.. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. కృతికా శుక్లా.. డీఎంహెచ్వో డా. జె.నరసింహ నాయక్, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా. మాధవి, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, విద్య తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు రూపాయి ఖర్చు లేకుండానే వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు. ఏఎన్ఎం/సీహెచ్వో, ఆశా, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటారని.. వారికి అవసరమైన ఆరోగ్య సేవలను గుర్తిస్తారని తెలిపారు. బీపీ, షుగర్ తదితర ఏడు రకాల పరీక్షలు ఇంటివద్దే చేసేందుకు అవసరమైన కిట్లు వారివద్ద ఉంటాయన్నారు. వివరాలను ప్రత్యేక యాప్లో పొందుపరిచి, కేస్ షీట్లను జనరేట్ చేస్తారన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి గ్రామాలు, పట్టణాల్లో హెల్త్ క్లినిక్/సచివాలయం యూనిట్గా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటవు తాయని.. ఈ శిబిరాల్లో ప్రజలకు స్పెష లిస్టు డాక్టర్ల కన్సల్టింగ్, పరీక్షల నిర్వ హణ, మందులు అందించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం గురించి కూడా ప్రజలకు పూర్తిస్థాయిలో అవ గాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్నవారు, గర్భిణీలు, బాలింతలు తదితరులపై ప్రత్యేకంగా దృష్టిసారిం చనున్నట్లు వెల్లడించారు. రక్త హీనత ఉన్నవారిని గుర్తించి.. వారికి అవసర మైన మందులు, పోషకాహారం అందిం చేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అమలుకు ఇప్పటికే జిల్లా, డివిజన్, మండలస్థాయి బృందాలను నియమించినట్లు వెల్లడించారు. జగనన్న సురక్ష కార్యక్రమం తరహాలో ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ప్రజలకు అవసరమైన వైద్య సేవలను గుర్తించి, అందించేందుకు ఉద్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలుచేసేందుకు అధికారులు కృషిచేయాలని.. 45 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా కీలక భాగస్వామ్యం అందించనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు పి.నారాయణమూర్తి, కె.ప్రసాద్ రాజ్, డీపీవో ఆర్.విక్టర్, ఐసీడీఎస్ పీడీ కె. ప్రవీణ, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. పి.రాధాకృష్ణ, ఎంహెచ్వో డా. కె.పృథ్వీచరణ్, జీజీహెచ్ వైద్య అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికా రులు తదితరులు హాజరయ్యారు.

## అధికారులకు ఇలక్కియ ఆదేశాలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. బుధవారం తాళ్ల రేవు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, కాకినాడ ఆర్డీవో ఎన్వీవీ సత్యనారాయణతో కలిసి ప్రజల వినతులను సావధానంగా విని, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లాస్థాయిలో జగననన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని.. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఇక నుండి ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జగనన్న చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో వివిధ సమస్యలపై 36 అర్జీలు అందాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పునఃప్రారంభమైన సంగీత శిక్షణ కేంద్రం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ సరస్వతి గానసభ ఆధ్వర్యంలో స్థాపితమైన సంగీత శిక్షణ కేంద్రం ఇటీవల కోవిడ్ కారణంగా నిలిపివేయ బడి తిరిగి నేడు అనగా ది.13-09-2023 తేదీన కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా చేతులమీదుగా పునః ప్రారంభం కాబడినది. ఈ సందర్భంగా జరిగిన సభలో సరస్వతి గానసభ అధ్యక్షులు KVS ఆంజనేయమూర్తి మాట్లాడుతూ, కాకినాడ సరస్వతి గానసభ ఆధ్వర్యంలో సూర్యకళామందిరం నందు MS సుబ్బలక్ష్మి, వి.బాలమురళీకృష్ణ, పండిట్ భీమసేన్ జోషి, పర్వీన్ సుల్తానా, TN శేష గోపాలన్ వంటి ఉద్ధండుల చేత కచేరీలు చేయబడిన నేపథ్యంలో 120 సంవత్సరాల చరిత్రగల సరస్వతి గానసభ ఆధ్వర్యంలో ఒక సంగీత శిక్షణ కేంద్రం ఏర్పాటు జరగాలని ఈ ప్రాంతం నుంచి గొప్ప గొప్ప విద్వాంసులు తయారు కావాలని ఆకాంక్షించి అట్టి సంగీత శిక్షణ కేంద్రం ఏర్పాటులోనూ, గాన సభ నిర్వహణ లోనూ అప్పటి ఉపాధ్యక్షురాలు లక్కరాజు శేషకుమారి చేసిన విశేష కృషికి నిదర్శనంగా ఆమె జ్ఞాపకార్థం సంగీత శిక్షణ కేంద్రానికి ఆమె పేరును పెట్టవలసినదిగా కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించి లక్కరాజు శేషకుమారి సంగీత శిక్షణ కేంద్రంగా దీనికి నామకరణం చేశామని తెలిపారు. ప్రస్తుతానికి గాత్రం, మృదంగం, వీణా వాయిద్యం, వేణునాదంతో పాటు కూచిపూడి నృత్యం విభాగాలలో శిక్షణను ఇస్తామని, అందుకు తగిన ఉపాధ్యాయులను ఏర్పాటు చేశామని, విద్యార్థులు నెలకు రూ.500/-లు చెల్లించి ఒక ఏడాది పాటు క్రమం తప్పకుండ హాజరైతే వారికి తిరిగి తాము కట్టిన మొత్తం రూ.6,000/-లు నుండి రూ.4,500/-లు సంవత్సరాంతంలో ఇచ్చేస్తామని ఇది విద్యార్థులను ప్రోత్సహించడానికి చేసిన ఏర్పాటు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసిన సంస్థ ఉపాధ్యక్షులు లక్కరాజు సత్యనారాయణకి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో సెక్రెటరీ పేపకాయల రామకృష్ణ, గౌరవ అధ్యక్షురాలు పెద్దాడ సూర్యకుమారి, జీవితకాలపు గౌరవ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీరామ నరసింగరావు, సభ్యులు చావలి సూర్య కుమారి, అన్నంరాజు సీతాపతిరావు, మల్లిడి వీరభద్రారెడ్డి, ఆనంద్, చెరుకువాడ సత్యనారాయణ, కాకినాడ లిటరరీ అసోసియేషన్ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## జిల్లాకు సోమశంకర్ నాయక్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబల్ కమిషన్ సభ్యులు వి.సోమశంకర్ నాయక్ జిల్లాలో ఈ నెల 14 వ తేదీ నుండి 16వ తేదీ వరకు పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ సాయంత్రం విజయవాడ నుంచి బయలుదేరి కాకినాడ ఆర్ అండ్ బీ అతిథి గృహానికి చేరుకొని రాత్రి బస చేస్తారు. ఈనెల 15వ తేదీ ఉదయం 10.30 గంటలకు బయలుదేరి రౌతులపూడి మండలంలో పర్యటించి అక్కడ గిరిజనులతో మాట్లాడతారు. తదుపరి రౌతులపూడి నుండి బయలుదేరి కాకినాడ చేరుకుని మధ్యాహ్నం 3 గంటలకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారులు, షెడ్యూల్ ట్రైబ్స్ నాయకులతో సమావేశ మవుతారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేస్తారు. ఈనెల 16వ తేదీ ఉదయం 10.30 గంటలకు బయలుదేరి శంఖవరం మండలంలోని గిరిజన గ్రామాలను సందర్శించి అక్కడ గిరిజనులను కలుసుకుంటారు. తదుపరి శంఖవరం నుండి బయలుదేరి కాకినాడలోని ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకొని కొద్దిసేపు విశ్రాంతి అనంతరం 3 గంటలకు విజయవాడ బయలుదేరుతారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని గిరిజన ప్రజలు వినియోగించు కోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## 68వ వార్డు పరిధిలో తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి 6వ జోన్ 68వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలకు తాగునీటికి ఈ నెల 15, 16 తేదీలలో అంతరాయం కలుగునని జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్ శేఖర్ బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. మింది నీటి శుద్ధి కేంద్రం 4.50 ఎంజిడి ప్లాంట్ పైప్ లైను ఫిల్టర్ చాంబర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందని, అందువలన సెప్టెంబర్ 15,16 తేదీలలో బి హెచ్ ఈ ఎల్, విశాఖ డైరీ, ఐ ఎన్ ఎస్ ఏకశిల, విశాఖ వైర్ రోప్స్ ప్రైవేట్ లిమిటెడ్, అలాగే 68 వ వార్డు ప్రాంతంలోని మింది, రామనగర్, కాలిక నగర్, అప్పన్న కాలనీ, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుం దన్నారు. ప్రజలకు తాగునీటి కొరకు కలుగు అసౌకర్యానికి చింతిస్తున్నామని కావున జివిఎంసి కమిషనర్, మంచినీటి విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసిందిగా తెలియజేశారు.

## ఈనెల 15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష -ఇంటింటా సర్వే ప్రారంభం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఒక్కరూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందంచాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి సి ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ బాబులతో కలసి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల, వైద్య ఆరోగ్య శాఖ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు మరియు, మున్సిపల్ కమిషనర్లతో ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే, ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ నుండి పార్లమెంట్ సభ్యురాలు సత్యవతి గారు, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ ఇతర అధికా రులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యా రు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రజ లకు ఉచితంగా వైద్య సేవలు అందం చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రం లో సుమారు 98 లక్షల వివిధ రకాల సర్టిఫికెట్లును ప్రజలకు ఉచి తంగా అందజేయడం జరిగిందన్నారు. అదే తరహాలో ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సంబం దితా శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాల ని జిల్లా కలెక్టర్లకు చూచించారు. ఈ నెల 15 నుండి వలంటర్ల, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాం నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించి కరపత్రాలను ప్రతి కుటుంబ సభ్యులకు అందజేసి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగించాలన్నారు.

ఈ నెల 16 నుండి ఏ యన్ యం లు, చి హెచ్ ఓ లు, ఆశావర్కర్స్ ప్రతి ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని వారి సమస్యల ను యాప్‌లో అప్‌లోడు చేసి, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహిం చే ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందన్న విషయాన్ని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించే వైద్య సేవలు ఎలా పొందాలి, ఏ ఆసుపత్రులకు వెళ్లాలి, ఏయే రకాల జబ్బులకు ఏ ఆసుపత్రిలో చికిత్సలు చేస్తారన్న విషయాలను ప్రజలకు పూరిగా అవగాహన కలిగించాలన్నారు.

సెప్టెంబర్ 30 నుంచి గ్రామ మండల స్థాయిలో నిర్వహించే మెడికల్ క్యాం పులు నిర్వహణకు సంబంధించి మండ ల ఎంపిడిఓలు బాధ్యతలు తీసుకొని మెడికల్ క్యాపులు నిర్వహణకు సం బంధించిన పాఠశాలలను గుర్తించాలన్నారు.

మెడికల్ క్యాంపులు నిర్వహించే మూడు రోజులు ముందుగా వలంటీర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు మళ్లీ ఒకసారి ప్రతి ఇంటింటికి వెళ్లి ఎక్కడ మెడికల్ క్యాంపులు ఎక్కడ నిర్వహించ నున్నారో ఆ వివరాలను వారికి తెలియజేయాలన్నారు. మెడికల్ క్యాంపు లో వైద్య సేవలు పొందిన వారికి మందులు ఉచితంగా అందజేయాలని, ఎవ్వరు కుడా మాకు మందులు ఇవ్వలేదని చెప్పకూడదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబం ధించి 45 రోజులు పాటు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్లకు చూచించారు.

## 16వ వార్డులో పింఛన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి అన్నారు. బుధవారం వార్డు సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు చేస్తున్నామని, వార్డులో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కృషి ఫలితంగా కొత్తగా 18 పింఛన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ దాడి గోవింద్, వెల్ఫేర్ రామ్మోహన్, వలంటీర్లు పాల్గొన్నారు.

# హెయిర్ ఫాల్‌కు కరివేపాకు జ్యూస్



జుట్టు రాలడం అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. జుట్టు రాలుతుందనే ఆందోళనలో చాలా మంది ఉన్నారు. దీని కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కడం లేదని బాధపడు తుంటారు. జుట్టు రాలడాన్ని అరికట్టడానికి దుకాణాల్లో రకరకాల నూనెలు అమ్ము తుంటారు. వాటిని కొని నెలల తరబడి వాడినా, ఆశించిన ఫలితం మాత్రం పొందలేరు.

జుట్టు దృఢంగా ఉండాలంటే అందుకు పోషకాలు చాలా అవసరం. పోషకాలు సరిపడా కుదుళ్ళకు అందనప్పుడు, ఎక్కువగా జుట్టు రాలడం ప్రారంభమ వుతుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి రకరకాల హెయిర్ ప్యాక్‌లు ఉన్నాయి. ఇలాంటివి తక్షణ ఫలితాలు ఇవ్వకపోగా జుట్టు రాలడం ఇంకాస్త ఎక్కువ అవుతుంది. ఇలాంటి పరిస్థితిలో న్యాచురల్‌గా మనం హెయిర్ ఫాల్ తగ్గించుకోవచ్చు. మన పెరట్లో ఉండే కరివేపాకు సహాయపడుతుంది. ఈ ఆకును జ్యూస్ చేసి తాగితే మంచి ఫలితం ఉంటుంది.

**కరివేపాకులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది:** ఐరన్ చాలా ఆహారాలలో లభిస్తుంది. అయితే, కరివేపాకులో ఎక్కువగా ఉంటుంది. అందుకే జుట్టు బాగా పెరగాలంటే కరివేపాకును తినమని మన పూర్వీకులు చెప్పారు. కరివేపాకు పొడిని ఆహారంలో చేర్చుకుంటే, జుట్టు బలంగా మరియు ఒత్తుగా పెరుగుతుంది. వాస్తవానికి, జుట్టు ఆరోగ్యానికి వెలుపల మనం చేసే పనుల కంటే పోషకమైన ఆహారాలు తినడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

**కరివేపాకు ఎలా తినాలి?** మీ రోజువారీ ఆహారంలో కరివేపాకులను ఎక్కువగా చేర్చుకోండి. అందుకు కరివేపాకును మసాలాగా వాడడమే కాకుండా చట్నీలు, కరివేపాకు అన్నంలా చేసుకుని తరచూ తింటుంటారు. ఇది శరీరంలో ఐరన్ కంటెంట్‌ను పెంచి, జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది మరియు కంటి చూపును మెరుగుపరుస్తుంది.

జుట్టు రాలడాన్ని నియంత్రించడానికి మరొక గొప్ప మార్గం కరివేపాకు రసం. కరివేపాకు జూసా అని మీరు ఆశ్చర్యపో వచ్చు. అవును కరివేపాకుతో జ్యూస్ తయారు చేసి తాగితే జుట్టు రాలడం అరకట్టడంలో మంచి ఫలితం ఉంటుంది.

**కరివేపాకు రసం చేయడానికి కావలసిన పదార్థాలు:** కరివేపాకు - 1 పిడికెడు, జీలకర్ర - 1/4 టీస్పూన్, పెరుగు - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - కావలసిన పరిమాణం, పసుపు పొడి - 2 చిటికెడు, తోటకూర పొడి - 2 చిటికెడు.

**రెసిపీ:** ముందుగా కరివేపాకును మిక్సీ జార్‌లో నీళ్లలో వేసి వడపోయాలి. తర్వాత అందులో జీలకర్ర, పెరుగు, ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేయాలి. రుబ్బిన మిశ్రమంతో కావాల్సినంత నీళ్ల పోసి పసుపు, ఇంగువ పొడి కలిపితే కరివేపాకు రసం రెడీ. ఇలా జ్యూస్ తయారు చేసి తాగితే ఎలాంటి చేదు కానీ, వగరుకానీ ఉండదు.

**జుట్టు పెరగడంతో పాటు కరివేపాకు రసం యొక్క ఇతర ప్రయోజనాలు:**

- శరీరంలోని చెడు కొవ్వులు కరిగిపోతాయి.
- నిలిచిపోయిన కఫం కరిగి బయటకు ప్రవహిస్తుంది.
- రక్తంలోని విషపదార్థాలు తొలగిపోయి రక్తం పరిశుభ్రంగా ఉంటుంది.
- శరీరంలో రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. ముఖ్యంగా తలలో రక్త ప్రస రణ క్రమబద్ధం అవుతుంది, జుట్టు రాలడం తగ్గుతుంది మరియు జుట్టు పెరుగుదల మెరుగుపడుతుంది.
- శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.

# థైరాయిడ్ సమస్యకి చెక్ పెట్టే చామంతి టీ



మనలో చాలా మంది పాలు, టీ పౌడర్ మరియు చక్కరతో చేసిన సాధారణ టీ తాగటానికి ఇష్టపడుతుం టారు. కానీ ఆరోగ్య నిపుణులు ఇలాంటి టీ తాగటానికి బదులుగా హెర్బల్ టీ తాగమని సలహా ఇస్తుంటారు. ఎందుకంటే సాధారణ టీలలో ఉండే కెఫీన్ వలన బ్లడ్ ప్రెషర్ తో తోపాటు డయాబెటిస్ బారిన పడే అవకాశాలు ఉన్నాయి.

ఇక అసలు విషయానికి వస్తే మన దేశంలో ఎక్కువ మంది భాదపడుతున్న మరి రుగ్మత థైరాయిడ్ గ్రంధి లోపం. మన శరీరంలోని అది పెద్ద గ్రంధి ఇదే. ఒకవేళ ఈ థైరాయిడ్ గ్రంథిలో లోపాలు కనుక ఏర్పడితే మన పూర్తి శరీరం ప్రభావానికి లోనవుతుంది. మనము రోజు హెర్బల్ టీ తాగితే కనుక థైరాయిడ్ సమస్యల నుండి ఉపశమం పొందవచ్చు అని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

**థైరాయిడ్ కోసం చామంతి టీ** : హార్బర్ టీ అంటే చామంతి టీ అని మా ఉద్దేశ్యం. సాధారణంగా మనం చామంతి టీ గురించి మనం విని ఉందాము కానీ దీని ఈ టీ వలన చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. నిజానికి చామంతి టీ సహజ ఫ్లావనాయిడ్ లను కలిగి ఉంటుంది. ఇది చాలా మొక్కల్లో కనపడే ఔషధం. చామంతి టీలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి మరియు థైరాయిడ్ సమస్యలలో నివారించడంలో చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది.

థైరాయిడ్ సమస్యకి చామంతి టీ ఎలా ఉపయోగ పడుతుంది

థైరాయిడ్ సమస్యని తగ్గించుకోవడంలో చామంతి టీ ఎలా ఉపయోగపడుతుంది అనే విషయాన్ని గ్రేటర్ నోయిడాలోని జిమ్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న ప్రముఖ డైటీషియన్ డాక్టర్ ఆయుషి యాదవ్ తెలిపారు.

1) థైరాయిడ్ సమస్య తో బాధ పడేవారి జుట్టు తొందరగా విరిగి రాలిపోతుంది. కానీ రోజూ ఈ చామంతి టీ ని తాగడం వారి జుట్టు సమస్యలు దాదాపు తగ్గుతాయి.

2) చామంతి టీ తాగడం వల్ల థైరాయిడ్ సమస్య పూర్తిగా తగ్గదు. కానీ, ఈ టీ థైరాయిడ్ సమస్యని తగ్గించడంలో రామబాణంలా పని చేస్తుంది.

3) ఈ హెర్బల్ టీ తాగడం వల్ల థైరాయిడ్ సమస్యల వలన కలిగే జుట్టు రాలడం, పల్చటి జుట్టు వంటి దూరం అవుతాయి.

4) అధిక బరువు తో బాధపడేవారు ఈ స్పెషల్ టీని తప్పనిసరిగా తాగాలి, దీని వల్ల పొట్ట మరియు నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడం ప్రారంభమవుతుంది.

5) డయాబెటిక్ రోగులకు కూడా ఈ హెర్బల్ టీ ఎంతగానో సహాయపడుతుంది. దీనిని తాగడం వల్ల రక్తంలో ఉండే రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది.

6) దీనిని తాగడం వల్ల మానసిక పరిస్థితి కూడా మెరుగుపడుతుంది. ఎందుకంటే చామంతి టీ లో టెన్షన్ మరియు ఒత్తిడి ని తగ్గించే గుణాలు ఉంటాయి. దీనిని తాగడం వల్ల తాజా అనుభూతి కూడా కలుగుతుంది.

# ఈ ఆయిల్‌తో కొలెస్ట్రాల్, షుగర్ కంట్రోల్‌లో ఉంటాయి




బ్లాక్ సీడ్, దీనినే నల్ల జీలకర్ర, కలోంజీ అంటారు. వీటిని నేటి కాలంలో చాలా మంది జుట్టు ఆరోగ్యాన్ని పెంచడానికి వాడుతున్నారు. అయితే, జుట్టు ఆరోగ్యమే కాదండి. ఇది మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. ఈ బ్లాక్ సీడ్స్‌తో తయారైన ఆయిల్‌లో ఆయుర్వేదం ప్రకారం ఎన్నో ప్రయోజనాలని అందిస్తుంది.

**ఎముకల బలానికి:** బ్లాక్ సీడ్స్ ఆయిల్ అనేది కాల్షియానికి మంచి మూలం. రుమాటిక్ వ్యాధులకి కూడా ఇది మంచి ఔషధం. బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యలకి ఇది మందులా పనిచేస్తుంది. దీని సప్లిమెంట్స్ రుమాటిక్ సమస్యలతో బాధపడేవారికి వాపుని తగ్గిస్తుంది. దీంతో నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని అప్లై చేయడం వల్ల ఈ సమస్య తగ్గుతుంది.

**చర్మానికి:** జుట్టు, చర్మ ఆరోగ్యానికి కలోంజి సీడ్స్ చాలా మంచిది. బ్లాక్ సీడ్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి తామర వంటి కొన్ని చర్మ సమస్యలకి ట్రీట్‌మెంట్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. బ్లాక్ సీడ్ ఆయిల్‌ని చర్మానికి అప్లై చేయడం వల్ల మొటిమలు, సోరియాసిస్ వంటి చర్మ సమస్యల నుండి బయటపడొచ్చు. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి పొడి చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది.

**ఆస్తమా, అలర్జీ:** ఈ నూనె ఆస్తమా, అలర్జీలు, ఊపిరితిత్తుల సమస్యలకి మంచి ఔషధంగా చెప్పొచ్చు. బ్లాక్ సీడ్ ఆయిల్‌లో థైమోక్వినాన్ ఉంటుంది. ఇది ఊపిరితిత్తులలో మంటను తగ్గిస్తుంది. ఉబ్బసం వచ్చినప్పుడు ఆ వ్యక్తి సరిగ్గా శ్వాస తీసుకోవడం కష్టంగా చేస్తుంది. బ్లాక్ సీడ్ ఆయిల్ వాపును తగ్గించి శ్వాసనాళాల్లోని కండరాలని సడలించడం ద్వారా ఉబ్బసం సమస్యని తగ్గిస్తుంది.

**మధుమేహానికి మందుగా:** కలోంజి, ఆ ఆయిల్ మధుమేహానికి మందుగా వాడొచ్చు. బ్లాక్ సీడ్ ఆయిల్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించి ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇన్సులిన్ నిరోధకతని తగ్గిస్తుంది. కణాల పనితీరుని ప్రేరేపించి ప్రేగుల్లోని ఇన్సులిన్ శోషణని తగ్గిస్తుంది. ఇది మధుమేహం ఉన్నవారికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఇస్తుంది.

**కొలెస్ట్రాల్:** బ్లాక్ సీడ్ ఆయిల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. బ్లాక్ సీడ్ ఆయిల్ హెల్దీ కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సాయపడే హెల్దీ ఫ్యాటీ యాసిడ్స్‌ని కలిగి ఉంటుంది. బ్లాక్ సీడ్ ఆయిల్ శరీరంలో ఏర్పడే కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించి, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంది.

# బాస్మతి బియ్యం ఆరోగ్యానికి మంచిదేనా?



ఏదైనా స్పెషల్‌గా తినాలంటే చాలా మంది బిర్యానీ, పలావ్ తింటారు. ఈ బియ్యం నార్మల్ బియ్యం కంటే సన్నగా, పొడుగ్గా ఉంటాయి. అయితే, ఈ బియ్యంలో ఎక్కువగా డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి.

**బాస్మతి బియ్యంలోని పోషకాలు:** బియ్యంలో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బాస్మతి రైస్‌లో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. 50, 58 మధ్య గ్లైసెమిక్ లెవల్స్‌తో బాస్మతి బియ్యం తక్కువ నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచిక ఆహారం. బాస్మతి బియ్యంలో ఎక్కువ స్థాయిలో ఫైబర్ ఉంటుంది. డైటరీ ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించొచ్చు.

**చర్మం, జుట్టుకి:** బాస్మతి బియ్యంలో ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుని ప్రోత్సహించే పోషకాలు ఉన్నాయి. ఇందులోని బి విటమిన్స్, జింక్ మెరిసే చర్మం, ఆరోగ్యకరమైన జుట్టుకి హెల్ప్ చేస్తుంది.

**గుండె ఆరోగ్యం:** బాస్మతి బియ్యంలో సహజంగా సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయనాళ పనితీరుకు దోహదం చేసే కార్డియో ప్రొటెక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**యాంటీ ఆక్సిడెంట్స్:** బాస్మతి రైస్‌లో విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి బాడీలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. కణాలను రక్షించడంలో, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని యాంటీ ఆక్సిడెంట్స్ కీ రోల్ పోషిస్తాయి.

**జీర్ణక్రియకి మంచిది:** బాస్మతి బియ్యంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రేగు కదలికలని ప్రోత్సహించి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది శరీరం నుండి వ్యర్థాలను జీర్ణం చేసి తొలగించడానికి, ముఖ్య పోషకాలను పొందడానికి హెల్ప్ చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయి.

**బరువు తగ్గడం:** బరువు తగ్గడంలో బాస్మతి బియ్యం హెల్ప్ చస్తాయి. బాస్మతి రైస్‌లోని ఫైబర్ బాడీలో నెమ్మదిగా కలిసిపోతుంది. దీంతో ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. రోజంతా తక్కువ తినడానికి హెల్ప్ చేస్తుంది. బాస్మతి బియ్యంలో తక్కువ కేలరీలు ఉంటాయి. కాబట్టి, బరువు తగ్గాలని ట్రై చేస్తే బాస్మతి రైస్ బెస్ట్ ఆప్షన్.

**అలర్జీలు ఉండవు:** బాస్మతి బియ్యం తింటే ఎలాంటి అలర్జీలు ఉండవు. అలర్జీ ప్రతిచర్యలకు కారణమయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండా తినొచ్చు.

# రోజూ ఓ చెంచా తేనెని తీసుకుంటే ఈ సమస్యలన్నీ దూరం



తేనె తీసుకుంటే చాలా సమస్యలు దూరమవుతుంది. తేనె ఆరోగ్యంతో పాటు చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. తేనె తినడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. స్వీట్స్ ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. దీని వల్ల షుగర్ వంటి సమస్యలు వస్తాయి. అయితే, తేనే నేచురల్ స్వీట్‌నర్ దీని వల్ల ఎలాంటి సమస్యలు రావు. అయితే, దీనిని కొనేటప్పుడు నేచురల్ తేనె తీసుకోవడం మంచిది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది.

**తేనెలోని పోషకాలు:** తేనెలో పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎన్నో సమస్యల్ని దూరం చేస్తుంది. ఓ చెంచా తేనెలో కేలరీలు 58, కొవ్వు 0, కార్బోహైడ్రేట్స్ 15.3 గ్రామ, ఫ్రక్టోజ్ 8.4 గ్రా, గ్లూకోజ్ 6.గ్రా, ప్రోటీన్ 0.08 గ్రా, నీరు -3.5 గ్రాములు ఉంటాయి.

**శక్తిని ఇస్తుంది:** శరీరానికి శక్తిని ఇవ్వడానికి తేనె చాలా మంచిది. తేనె నేచురల్ హెల్దీ బూస్టర్. ఇందులో ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ త్వరగా రక్తంలోకి ప్రవేశించి మానవ శరీరానికి శక్తిని అందిస్తుంది. అందుకే మార్నింగ్ డ్రింక్స్‌లో చక్కెరకి బదులు తేనె కలుపుకోవచ్చు. ఉదయం బ్రెడ్‌ని జామ్ బదులు తేనె తీసుకోవచ్చు. దీని వల్ల అలసట దూరమవుతుంది. వర్కౌట్ తర్వాత ఇది బాడీకి శరీరానికి శక్తిని ఇస్తుంది.

**గుండె ఆరోగ్యం:** తేనెలో పాలీఫొనిక్ యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె సమస్యల్ని దూరం చేయడంలో ఇవి బాగా హెల్ప్ చేస్తాయి. రక్తనాళాలు సన్నబడకుండా నిరోధించడానికి కూడా ఇది చాలా మంచిది. తేనెలోని సహజమైన తీపి శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది ఇన్సులిన్ లోపం వల్ల వచ్చే డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఊబకాయం తగ్గడానికి:** ఇక ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమమరసం, తేనె కలిపి పరగడపున తీసుకుంటే పొత్తికడుపులోని పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇందులోని యాంటీ సెల్యులాయిడ్ గుణాలు బాడీలోని జీవక్రియని పెంచి బరువు తగ్గిస్తాయి. అయితే, ఎక్కువగా తీసుకోకపోవడమే మంచిది.

**ఇమ్యూనిటీ:** ఇమ్యూనిటీని పెంచడంలో కీ రోల్ పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్న తేనె జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. శరీరంలో ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ అవుతుంది. కాబట్టి, ఉదయాన్నే పరగడుపున నిమ్మరసం, తేనె కలిపి తాగడం వల్ల బాడీ దృఢంగా ఉండి ఇమ్యూనిటీ పెరుగుతుంది.

**దగ్గుకి మందుగా:** చాలా రోజులుగా తేనెని దగ్గుకి మందుగా వాడతారు. దీనిని తీసుకోవడం వల్ల దగ్గు తగ్గుతుంది. తేనెలోని యాంటీ మైక్రోబయల్ గుణాలు గొంత, ఊపిరితిత్తుల్లోని బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లని దూరం చేసి సీజనల్ సమస్యల్ని తగ్గిస్తుంది. దగ్గుతో బాధపడేవారు తేనెని తీసుకోవచ్చు.

# వర్షాకాలంలో ఇమ్యూనిటీ పెరగడానికి ఈ పండ్లు తినండి

వర్షాకాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్‌లో ఎన్నో రగాల రోగాలు దాడి చేస్తుంటాయి. డెంగీ, చికన్ గున్యా, మలేరియా, కలరా, టైఫాయిడ్, డయేరియా, వైరల్ ఫీవర్ వంటి ఎన్నో వ్యాధులు ఎక్కువగా విజృంభిస్తాయి. వీటితో పాటు జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ సమస్యలు కూడా ఇబ్బంది పెడుతుంటాయి. వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంపై దాడి చేస్తుంటాయి. ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. మన ఇమ్యూనిటీని బూస్ట్ చేయడానికి, కొన్ని పండ్లు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

**జామపండు:** జామపండులో విటమిన్ 'సి' నారింజలో కంటే 4 రెట్లు అధికంగా ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. జామకాయలోని పోషకాలు పోషకాలు వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడతాయి. జామకాయలో లైకోపీన్, సోడియం, పొటాషియం, ప్రొటీన్లు, యాంటీఆక్సిడెంట్లు, బి3, బి6 వంటి పోషకాలూ అధికంగా ఉంటాయి. ఇవి అనారోగ్యాలు రాకుండా రక్షిస్తాయి.

**దానిమ్మ:** ఈ కాలంలో దానిమ్మ విరివిగా లభిస్తుంది. దానిమ్మ గింజల్లో ఉండే ఔషధ గుణాలు అంటువ్యాధులను తట్టుకునేలా శరీరానికి రోగనిరోధక శక్తిని అందిస్తాయి. మెదడుకు రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేసి, దాని పనితీరును మెరుగుపరుస్తాయి. దీంతో పాటు అతిసారం, గుండె జబ్బులు, రక్తహీనత, రక్త పోటు వంటి వ్యాధులను అరికడతాయి. గ్లాసు దానిమ్మ రసం తీసుకుంటే ఒక రోజుకు సరిపడా ఫోలిక్ యాసిడ్ దొరుకుతుంది. ఇందులోని విటమిన్ ఎ, సి, ఇ వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా తయారవుతాయి.



**యాపిల్:** యాపిల్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అధిక బరువు తగ్గేందుకు, గుండె ఆరోగ్యానికి యాపిల్స్ మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్, విటమిన్ సి, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, ఫొలేట్, బీటా కెరోటీన్, విటమిన్ కె వంటి పోషకాలు మన శరీరానికి సంపూర్ణ పోషణను అందిస్తాయి. యాపిల్‌లోని పీచుపదార్థం కారణంగా మల, మూత్ర విసర్జనలో ఎదురయ్యే సమస్యలు కూడా త్వరగా నయమవుతాయి. మొత్తానికి రోగనిరోధక శక్తిని పెంచి, అనేక వ్యాధులతో పోరాడే శక్తినిస్తుంది.

**నేరేడు:** నేరేడు పండులో విటమిన్ 'సి' రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. విటమిన్ సి చర్మ ఆరోగ్యానికి, సౌందర్యానికి ఎంతో సహకరిస్తుంది. అజీర్తి, అతిసారం సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. రక్తహీనత ఉన్నవాళ్లు తింటే ఈ పండు ఆ లోపాన్ని పూరించి హెమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరాని పెంచి శరీరం చురుగ్గా ఉండేట్టు చేస్తుంది.

**అల్బకర:** వర్షాకాలంలో ఎక్కువగా లభించే అల్‌బకర పండ్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా ఈకాలంలో ఎక్కువగా ఇబ్బందిపెట్టే జలుబు సమస్యను తగ్గించి, రోగనిరోధకశక్తి మెరుగుపడేలా చేస్తాయి. గుండెపోటు, రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు ఆస్తమా, జ్ఞాపకశక్తి తగ్గడం, అధిక బరువు వంటి సమస్యల నుంచి బయటపడేస్తుంది.

# మాటలకందని విషాదం

## అపార్ట్‌మెంట్ భవనంలో అగ్ని ప్రమాదం 54 మంది సజీవదహనం



ఓ అపార్ట్‌మెంట్ భవనంలో అర్ధరాత్రి వేళ ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి 50 మందికిపైగా సజీవ దహనమయ్యారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు. అత్యంత భయంకరమైన ఈ దుర్ఘటన వియత్నాం రాజధాని హనోయిలో చోటుచేసుకుంది. మంటల్లో కాలిపోతున్న బాధితుల ఆర్తనాదాలు, హాహాకారాలతో ఆ ప్రాంతం అట్టుడికిపోయింది. అర్ధరాత్రి వేళ కొంతమంది నిద్రలో ఉండగా, మరి కొందరు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే తొమ్మిదంతస్తుల భవనం మంటల్లో కాలిపోయింది.

స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 11.30 గంటల సమయంలో పదంతస్తుల భవనం పార్కింగ్ ఫ్లోర్‌లో తొలుత మంటల చెలరేగాయి. అక్కడ నుంచి పైన ఉన్న 9 అంతస్తులకు ఇవి వ్యాపించాయి. రాత్రి సమయం కావడంతో ప్రతి ఒక్కరూ ఇళ్లలోనే ఉన్నారు. ఆ భవనంలో మొత్తం 45 కుటుంబాలకు చెందిన 150 మంది వరకూ నివాసం ఉంటున్నారు. ఇరుకైన ప్రదేశంలో భవనం ఉండటం వల్ల సహాయక చర్యలకు అటంకం ఏర్పడింది. మంటల్లో చిక్కుకున్న చాలా మంది బయటపడలేక సజీవ దహనమయ్యారు.

క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించగా, ఇప్పటి వరకు 54 మంది చనిపోయినట్టు అధికారిక న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. వీరిలో కనీసం ముగ్గురు చిన్నారులు ఉన్నట్టు తెలిసింది. ప్రమాదం రాత్రి సమయంలో జరగడం వల్ల ప్రాణనష్టం అధికంగా ఉంది. కాగా, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. తొలుత పార్కింగ్ ఫ్లోర్‌లో మంటలు వచ్చినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బాధితుల హహాకారాలతో ఆ ప్రాంతం భీతావాహంగా మారింది. మొత్తం 74 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. ప్రమాద స్థలికి సమీపంలో ఉన్న ఓ మహిళ మాట్లాడుతూ, సాయం కోసం బాధితులు కేకలు వేశారు కానీ మేము ఎక్కువ మందిని రక్షించలేకపోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ ఇరుకైన స్థలంలో ఉందని, తప్పించుకోడానికి బాధితులకు అవకాశం లేకపోయిందన్నారు.

అపార్ట్‌మెంట్ భవనంలో చుట్టూ ఇనుప గ్రిల్స్ ఉన్న చిన్న చిన్న బాల్కనీలతో పాటు ఒకే ఒక నిష్క్రమణ ద్వారం ఉందని, కనీసం బయట ఎమర్జెన్సీ మెట్లు కూడా లేవని అధికారులు పేర్కొన్నారు. మంటల నుంచి తప్పించడానికి ఒక చిన్న పిల్లవాడిని పై అంతస్తు నుంచి విసిరేశారని మరో వ్యక్తి చెప్పారు. 'నేను నిద్రలో ఉండగా ఏదో కాలిన వాసన రావడంతో బయటికి వెళ్లేసరికి మంటలు వ్యాపించాయి' అని ఆమె చెప్పింది.

ఇటీవల కొన్నేళ్లుగా వియత్నాంలో ఘోరమైన అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్న దాఖలాలు ఉన్నాయి. ఏడాది కిందట వియత్నాం వాణిజ్య నగరం హొ చి మిన్హ్‌లోని ఓ బార్‌లో అగ్ని ప్రమాదం సంభవించి 32 మంది చనిపోయారు. ఈ ప్రమాదంలో మరో 17 మంది గాయపడ్డారు. అదే నగరంలో 2018లో ఓ అపార్ట్‌మెంట్ భవనంలో మంటలు చెలరేగి 13 మంది సజీవదహనమయ్యారు.

# నిర్లక్ష్యం చేస్తే ఇలానే అవుతుంది



ద్విచక్ర వానహం నడిపే వారికి ఏముండాలి? లైసెన్స్ ఉండాలి. ఇంకా.. ఆ.. హెల్మెట్ ఉండాలి. అవును ద్వికచక్ర వానం నడిపేవారికి తప్పకుండా హెల్మెట్ ఉండాలి. కానీ చాలా మంది హెల్మెట్ ధరించడానికి ఇష్టపడరు. వెంట్రుకలు రాలిపోతున్నాయిని, చమట వస్తుందని హెల్మెట్ పెట్టుకోరు. కానీ ద్విచక్ర వాహనాలకు జరిగే ప్రమాదాల్లో ఎక్కువ మంది హెల్మెట్ లేకుండా తలకు దెబ్బ తగిలి మరణిస్తున్నారు. హెల్మెట్ ప్రాముఖ్యతన ట్రాఫిక్, పోలీసు శాఖ ప్రచారం చేస్తూనే ఉంది. హెల్మెట్ లేకుంటే ఫైన్ కూడా విధిస్తున్నారు.

అయినా చాలా మంది హెల్మెట్ ధరించడం లేదు. తాజా తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెల్మెట్ అవశ్యకతపై ఓ ఎక్స్(ట్వీట్) చేశారు. ఈ ట్వీట్‌లో ఓ వీడియో కూడా పోస్ట్ చేశారు. ఈ వీడియో ఎక్కడిదో కాదు ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌కు సంబంధించిన వీడియోను సజ్జనార్ పోస్ట్ చేశారు. సోమవారం భారత్ పాకిస్థాన్ మధ్య శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా బౌలింగ్‌లో పాక్ బ్యాటర్ ఆఘా సల్మాన్ గాయపడ్డారు. ఆఘా సల్మాన్ స్వీప్ షాట్ కొట్టబోయాడు కానీ బాల్ పైకి లేచి ముఖానికి తాగింది.

ముఖంపై గాయమై రక్తం కూడా కారింది. అయితే ఆ సమయంలో ఆఘా సల్మాన్ హెల్మెట్ పెట్టుకోలేదు. గాయం తర్వాతా అతను హెల్మెట్ పెట్టుకున్నాడు. ముందే హెల్మెట్ ధరించి ఆడితే గాయం కాకపోయేది. దీన్ని ఉదాహరిస్తు సజ్జనార్ ట్వీట్ చేశారు. "ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచం లాంటిది. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ సమయంలో హెల్మెట్‌ను విధిగా ధరించాలి. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ఇలా ప్రమాదాలకు గురవుతారు జాగ్రత్త!" అని రాసి ఈ వీడియో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

కాగా ఈ మ్యాచ్‌లో భారత్ భారీ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 356 పరుగులు చేసింది. కోహ్లీ, రాహుల్ సెంచరీలతో అజేయంగా నిలిచారు. తర్వాత బ్యాటింగ్ దిగిన పాక్ 128 పరుగలుకే అలౌట్ అయింది. కుల్దీప్ కట్టుదిట్టంగా బౌలింగ్ వేసి పాక్ బ్యాటర్లను ఔట్ చేశాడు. నిన్న శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో కూడా భారత్ ఘన విజయం సాధించిది ఆసియా కప్ లో ఫైనల్‌కు దూసుకెళ్లింది.

# ప్రపంచ పటంపై జీ 20 శిఖరాగ్ర సదస్సు భారత ఖ్యాతిని మరింత పెంచిందా?

**న్యూ ఢిల్లీ** : గత ఏడాది జీ-20 ప్రెసిడెన్సీ బాధ్యతలను ఇండోనేషియా నుంచి భారత్ అందుకున్నప్పుడు దేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఇది భారత్‌కు లభించిన సువర్ణావకాశం అని కొందరు, రొటేషన్ ప్రకారం భారత్‌కు అధ్యక్ష బాధ్యతలు వచ్చాయి తప్ప అందులో ఏముంది గొప్ప అంటూ పెదవి విరిచినవారు మరికొందరు. ఇలా అందరూ విభిన్నరీతుల్లో తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం మాత్రం ఎవరి మాటలను లెక్కచేయకుండా ప్రెసిడెన్సీ ఎలా వచ్చిందన్నది కాదు, ఆ అధ్యక్ష బాధ్యతల్లో మనం ఏం చేశామన్నదే లోకం గుర్తు పెట్టుకుంటుంది అన్నట్టుగా పనిచేసింది. దేశంలోని 60 నగరాల్లో సుమారు 200 సమావేశాలను నిర్వహించింది.

జీ-20 సభ్యదేశాలు, ప్రత్యేక ఆహ్వానిత దేశాల ప్రతినిధులకు భారత్‌లోని సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించింది. ప్రపంచంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయాన్ని కలిగిన నేల ఇది అని ప్రపంచ దేశాలకు గుర్తుచేసింది. మిగతా ఖండాల్లో నాగరికత ఇంకా అభివృద్ధి చెందక ముందే ఎంతో పక్కాగా అభివృద్ధి చెందిన పట్టణ నాగరికత కల్గిన దేశం భారత్ అని వారికి తెలియజెప్పింది. ఇదంతా ఒకెత్తయితే.. వర్తమాన ప్రపంచంలో భారత్ శక్తి, సామర్థ్యాలు ఏంటన్నది ఈ జీ-20 అధ్యక్ష బాధ్యతల ద్వారా చాటి చెప్పింది. వాటిలో మచ్చుకు ఓ 5 కీలకాంశాలను గమనిద్దాం.

**ప్రపంచ వేదికపై పెరిగిన ఆదరణ:** ఇండియా / భారతదేశం అంటే పేదరికం, వెనుకబాటుతనం, అవిద్య, అనారోగ్యం ఇన్నాళ్లుగా అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలకు మన దేశంపై ఉన్న అభిప్రాయం ఇది. కానీ గత దశాబ్ద కాలంలో ఆ అభిప్రాయం పూర్తిగా మారుతూ వస్తోంది. అలాగని దేశంలో పేదరికం, వెనుక బాటుతనం నిర్మూలించేశామని అర్థం కానే కాదు. ప్రపంచానికి మన దేశంలోని బలహీనతలు మాత్రమే తెలిసే పరిస్థితి నుంచి బలాలను కూడా చాటుకునే స్థితికి చేరుకున్నాం. భారత్ ప్రపంచంలోనే అత్యధిక యువశక్తితో తొణకిసలాడుతున్న దేశం. ప్రపంచ మానవ వనరుల అవసరాలను తీర్చుతున్న దేశం. గణితం, సైన్స్, వైద్యం వంటి రంగాల్లో ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే కనిపిస్తున్నారు.

కేవలం ఉద్యోగులుగానే కాదు, అసామాన్య నాయకత్వ లక్షణాలను చూపుతూ అనేక మల్టీ నేషనల్ కంపెనీలకు



సీఈవోలుగా, అధిపతులుగా వ్యవహరిస్తున్నారు. ఇదే సమయంలో దేశంలో అమలు చేసిన సంస్కరణలు, కొత్త పన్ను విధానాల కారణంగా ఆర్థిక స్థితి గణనీయంగా మెరుగుపడింది. ప్రపంచంలోని టాప్ 5 ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ చేరింది. కోవిడ్-19 చైనా సహా ప్రపంచ దేశాలకు శాపంగా మారితే, భారత్ అందులో నుంచి కూడా వరాన్ని వెతుక్కుంది. అప్పటి వరకు ఎన్-95 మాస్కులు, పీపీఈ కిట్ల కోసం కూడా దిగుమతులపైనే ఆధారపడ్డ పరిస్థితి నుంచి అతి తక్కువ కాలంలో దేశీయ అవసరాలు తీరిపోను ఎగుమతులు చేసే స్థితికి చేరుకుంది.

అలాగే మన కంటే వెనుకబడిన దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లను పంపిణీ చేస్తూ ఆయా దేశాల ఆదారాభిమానాలు చూరగొంది. అనేక ప్రపంచ దేశాలతో సంబంధాలు మెరుగుపరుచుకుంది. ఇవన్నీ ఒక ఎత్తైతే, సరిగ్గా ఇదే సమయంలో జీ-20 ప్రెసిడెన్సీ భారత్‌కు దక్కడం మరో ఎత్తు. అందివచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడంతో పాటు భారత్ తన సత్తాను చాటేందుకు అత్యుత్తమ ప్రపంచ వేదికగా మార్చుకుంది.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ స్థాయి వేడుకలు, కార్యక్రమాలు నిర్వహించగలిగే సామర్థ్యంతో నిర్మించిన కొత్త ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ 'భారత మండపం'లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించడం ఒకెత్తు.. అక్కడ యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతూ సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడం మరో ఎత్తు. శిఖరాగ్ర సదస్సుకు కొద్ది రోజుల ముందే ప్రపంచంలో ఏ దేశమూ అడుగుపెట్టని చంద్రుడి దక్షిణ ధృవంపై భారత్ కాలుమోపడం ప్రపంచ పటంపై భారత ఖ్యాతిని మరింత పెంచింది.

# వాడివేడిగా జరుగబోతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు




ఓవైపు దేశంలో జమిలి ఎన్నికల హడావుడి, మరోవైపు స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో రాజకీయా పరిణామాలు వేగంగా మారిపోయిన వేళ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు తెర లేస్తోంది.

సెప్టెంబర్ 21 నుంచి ఐదు రోజులపాటు సమావేశాలను నిర్వహించాలని జగన్ ప్రభుత్వం ఇప్పటికే ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు సంచలన నిర్ణయాలకు దారితీస్తాయనే చర్చ జరుగుతోంది. అలాగే చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడిగా సమావేశాలు జరిగే వీలుందని టాక్ నడుస్తోంది.

షెడ్యూల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది వేసవిలో జరగాల్సి ఉంది. అయితే జమిలి ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ఎన్నికలు రావచ్చని అంటున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లును పెట్టడానికే పార్లమెంటు ప్రత్యేకంగా సెప్టెంబర్ 18 నుంచి సమావేశం కానుందని ఇప్పటికే వార్తలు వచ్చాయి. పార్లమెంటు సమావేశాలు సెప్టెంబర్ 22న ముగియనున్నాయి. ఇదే సమయంలో ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

జమిలి ఎన్నికలకు అనుకూలంగా పార్లమెంటు నిర్ణయం తీసుకుంటే దానిపై ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తారని ప్రచారం జరుగుతోంది. అలాగే వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకుంటారని, ఇందుకు సంబంధించిన బిల్లులను కూడా ప్రవేశపెడతారని చెబుతున్నారు.

ఇటీవల కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి సీపీఎస్ స్థానంలో జీపీఎస్ ను ప్రవేశపెట్టింది. వీటిపైనా తాజా అసెంబ్లీ సమావేశాల్లో బిల్లులు పెడతారని అంటున్నారు.

ఇవే కాకుండా కొన్ని ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులు, మరికొన్ని కొత్త బిల్లులను సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలపై సెప్టెంబర్ 14న ప్రభుత్వ, పార్టీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారని సమాచారం.

ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 21 నుంచి అయిదు రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. అవసరాన్ని బట్టి మరో రెండు రోజులు పాడిగిస్తారని చెబుతున్నారు. ఈ సమావేశాల్లోనే చంద్రబాబు అవినీతికి సంబంధించి ఆయన ప్రభుత్వ హయాంలో జరిగిన వివిధ కుంభకోణాలు, వాటిలో ఎంత ప్రజాధనాన్ని దోచుకున్నారు వంటి అంశాలపై సీఎం వైఎస్ జగన్ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారని తెలుస్తోంది. అసెంబ్లీ సాక్షిగానే చంద్రబాబు అవినీతిని సీఎం జగన్ ఎండగట్టనున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య హీట్ ఖాయమంటున్నారు.

# చంద్రబాబుపై అక్రమ అరెస్టు నిషేధించాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిషేధించాలని బుధవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లిలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమక్షంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు 'బాబుతో నేను', 'మేము సైతం మీకోసం' అనే కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు నిషేధించాలని డిమాండ్ చేశారు వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని, చంద్రబాబుని ఎదుర్కొనే ధైర్యం లేక దొంగ చాటుగా ఆధారాలు లేని అక్రమ కేసులు బనాయించి, అర్ధరాత్రి పూట దొంగచాటుగా అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, మాజీ జెడ్పిటిసి పైలా జగన్నాథరావు, మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న, నియోజక వర్గం నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియురాలిని ఇంజక్షన్‌తో పొడిచిన సైకో ప్రియుడు

బీటెక్ చదువుతున్న యువతిని ఓ యువకుడు ప్రేమ పేరుతో వేధిస్తూ ఆమె పొట్టలో ఇంజక్షన్ దింపడం కలకలం రేపింది. గత మూడేళ్లుగా ఆ యువకుడు ఆమె వెంటపడుతున్నాడు. దిశలో కేసు పెట్టినా వేధించడం ఆపలేదు. చివరికి ఆమె పొట్టలో ఇంజక్షన్ దించి పరారయ్యాడు. ఇప్పుడు ఆ ఇంజక్షన్‌లో ఏముందని పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళ్తే గుంటూరు నగరంలోని ఒక ప్రవేటు హాస్టల్ ఉంటూ యువతి బిటెక్ మూడో సంవత్సరం చదువుతుంది. మొదటి సంవత్సరంలో ఆమెకు సిటిజెన్ ఆసుపత్రిలో పనిచేసే నాగ బాలాజీ అనే యువకుడు పరిచయం అయ్యాడు. ఆ పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ కొద్దీ కాలంపాటు ప్రేమించుకున్నారు. అయితే ఆ తర్వాత ఆమె తోటి విద్యార్థులతో మాట్లాతుండటంతో అనుమానించాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుండి ఆమె అతనితో దూరంగా ఉంటూ వస్తూఉంది. ఈ క్రమంలోనే




ఆమెను బెదిరించడం మొదలు పెట్టాడు.

దీంతో ఆమె దిశ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇద్దరిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. ఆ తర్వాత కూడా నాగ బాలాజీ ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ యువతి వెంటపడుతూనే ఉన్నాడు. నిన్న ఆమె కాలేజ్ బస్సు మిస్ కావడంతో ఆర్టీసి బస్సుల్లో కాలేజీకి వెళ్లడాన్ని గమనించి ఆమెను వెంబడించాడు. కాలేజ్ దగ్గర యువతి దిగగానే ఆమెను తనతో పాటు రావాలంటూ బెదిరించాడు. దీంతో ఆమె అతనితో పాటు ఆటో ఎక్కింది. ఆటో గుంటూరు నగరంలోని అరండల్ పేట పోలీస్‌స్టేషన్ వద్దకు రాగానే గమనించిన ఆమె ఆటో దిగే ప్రయత్నం చేసింది. అయితే ఆటో దిగవద్దని దిగితే ఇంజక్షన్‌తో పొడుస్తానని బెదిరించాడు. అయినా సరే ఆమె దిగే ప్రయత్నం చేయడంతో ఇంజక్షన్ ఆమె పొట్టలో దించాడు.

ఆమె వెంటనే అరండల్ పేట పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లింది. ఇది గమనించిన పోలీసులు నాగ బాలాజీ వెంట పడగా పారిపోయాడు. అయితే ఆసుపత్రిలో పనిచేస్తున్న నాగ బాలాజీ ఆమెకు ఇంజక్షన్ ద్వారా ఏం ఇంజెక్ట్ చేశాడో అన్న భయం ఆమె బంధువుల్లో నెలకొంది. ఆమెను ఆసుపత్రికి తరలించగా ఇరవై నాలుగు గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచి డిశ్చార్జ్ చేశారు. నాగ బాలాజీ పట్టుబడితే గాని ఏం ఇంజెక్ట్ చేశాడో తెలియదని పోలీసులు అంటున్నారు. ప్రస్తుతనాకి సెలైన్ వాటరే ఇంజెక్ట్ చేసి ఉంటాడని భావిస్తున్నారు. కేవలం ఆమెను తనతో తీసుకెళ్లడానికి బెదిరించేందుకే ప్రయత్నం చేసి ఉంటాడని అనుకుంటున్నారు. నాగ బాలాజీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# మా ఓటర్లు వేరే అంటే - వీరేనా మీ ఓటర్లు జగన్ గారు? : గంటా

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సంఘం భారీగా దొంగ ఓట్లను గుర్తించినట్టు వస్తున్న వార్తలపై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ స్పందించారు. 27 లక్షల దొంగ ఓట్లు వైసీపీవేనా అని సీఎం జగన్‌ను ప్రశ్నించారు. ఈ ఓట్లతోనే వైఎస్ జగన్ 175కి 175 సీట్లు తమవే అని ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు.

'మా ఓటర్లు వేరే ఉన్నారు అంటే ఏంటో అనుకున్నాము. ఎన్నికల సంఘం 27 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పింది. వీరేనా మీ ఓటర్లు జగన్ గారు?. ఓహో ఈ ధైర్యంతోనేనా 175/175 సీట్లు మావే అనే ప్రగల్బాలు. రాష్ట్రంలో జీరో హౌస్ నెంబర్ తో 2,51,767 ఓట్లు నమోదు. ఒకే డోర్ నెంబర్ తో 10 ఓట్లకు పైగా ఉన్న ఇళ్లు 1,57,939. ఒకే డోర్ నెంబర్‌తో ఉన్న ఓట్లు 24,61,676 ఉన్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని,అధికారులపై అజమాయిషీ చేస్తూ, సాంకేతికంగా ఎక్కడా దొరక్కుండా, వాలంటీర్ల సహాయంతో పేర్లలో చిన్న చిన్న మార్పులు చేస్తూ అతి పెద్ద మోసానికి తెర లేపారు' అని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎప్పుడు ఏదో ఒక అలజడి సృష్టించి ప్రజలందరు



ఆ గొడవలో ఉంటే, మీరు మాత్రం దొంగ ఓట్లు సృష్టించడంలో నిమగ్నమయ్యారని విమర్శించారు. 'నియోజక వర్గాల వారీగా దొంగ ఓటర్ల లెక్కలు బయటపడాలి. దొంగ ఓటర్లతో పాటు వాటిని ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి కూడా శిక్షలు పడాలి. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుంది. ఇక ఈ రాష్ట్రంలో వైకాపా కు చెల్లుచీటి పడిపోయింది. ఈరోజు నుంచి మీకు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యింది' అని గంటా ట్వీట్ చేశారు.

# నిఫా వైరస్ తో మరణాల రేటు ఎక్కువ- కేరళ మంత్రి



కేరళలో బయటపడిన నిఫా వైరస్ బంగ్లాదేశ్ వేరియంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది మనుషుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని కేరళ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ ప్రకటించారు. ఈ వైరస్ తో మరణాల రేటు ఎక్కువని, వ్యాపించే తీవ్రత తక్కువని రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటన చేశారు. కోజికోడ్‌లో ఇద్దరు మరణించడానికి ఈ వైరస్ కారణమన్నారు. ఈ వైరస్ మెదడుపై దాడి చేసి, ప్రాణాంతకంగా మారుతుంది.

కేరళ రాష్ట్రంలో నిఫా వైరస్ వెలుగు చూడడం ఇదే మొదటి సారి కాదు. 2018లో మొదటి సారి బయటపడగా, 23 మంది ఇన్ఫెక్షన్ బారిన పడ్డారు. అదే ఏడాది 21 మంది ఈ వైరస్ కారణంగా మరణించారు. 2019, 2021లోనూ ఒక్కొక్కరు చొప్పున ఈ వైరస్ కారణంగా ప్రాణాలు విడిచారు. నిఫా వైరస్‌కు ఎలాంటి టీకా, చికిత్స లేదు. మనుషుల నుంచి, గబ్బిలాల నుంచి, పందుల నుంచి ఇది సోకుతుంది. మలేషియా, సింగపూర్ లో 1999లో తొలిసారి దీన్ని గుర్తించారు.

మరోవైపు పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ టీమ్ బుధవారం కేరళకు రానుంది. కోజికోడ్ మెడికల్ కాలేజీలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అనుమానితులకు పరీక్షలు నిర్వహించనుంది. చెన్నై నుంచి ఎపిడెమాలజిస్టుల బృందం రానుంది. కోజికోడ్ పరిధిలోని ఏడు పంచాయితీలను కంటెయిన్ మెంట్ జోన్లుగా ప్రకటించారు. చికిత్స కోసం మోనోక్లోనల్ యాంటీబాడీలను పంపించేందుకు ఐసీఎంఆర్ అంగీకరించింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు వైరస్ ప్రభావిత ప్రాంతాల నుంచి ఇతర చోట్లకు, ఇతర ప్రాంతాల నుంచి అక్కడకు ఎవరినీ అనుమతించేది లేదని జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

# కాశీ, అయోధ్య చుట్టిరావడానికి పది రోజుల టూర్



పుణ్యక్షేత్రాలను చుట్టి వచ్చేందుకు ఐఆర్‌సీటీసీ మరో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. పది రోజుల పాటు సాగే ఈ కొత్త టూర్ లో కాశీ, అయోధ్య, పూరీ సహా ఆరు ప్రఖ్యాత ఆలయాలను సందర్శించవచ్చని చెబుతోంది. స్లీపర్ క్లాస్ ప్రయాణం, భోజనం, బస ఏర్పాట్లకు కేవలం రూ.16 వేలతో ఈ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందుకోసం భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ లను నడుపుతోంది. ఈ ట్రైన్ లో స్లీపర్, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ క్లాస్‌లలో ప్రయాణించే వీలుంది. అక్టోబర్ 12న సికింద్రాబాద్ నుంచి ఈ యాత్ర ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు.

ఈ ప్యాకేజీలో భాగంగా ఉదయం టీ, టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన (శాకాహారం మాత్రమే) సదుపాయాలతో పాటు ప్రయాణ బీమా, టూర్ ఎస్కార్ట్‌ను అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు. అయితే, ఆలయాల్లో దర్శన టికెట్లు, పార్కులు, బీచ్‌లలో ఇతర ఖర్చులు, ఎంట్రీ టికెట్ ఖర్చులు యాత్రికులే భరించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఐఆర్ సీటీసీ వెబ్ సైట్ లో చూడాలని సూచించారు.

**యాత్ర వివరాలు:** పూరి-కాశీ-అయోధ్య(ఎస్‌సీజెడ్‌బీజీ-14) యాత్ర అక్టోబర్ 12న సికింద్రాబాద్ నుంచి ప్రారంభం కానుంది. తొమ్మిది రాత్రులు 10 పగళ్లు కొనసాగే ఈ యాత్రలో 716 మందికి మాత్రమే అవకాశం ఉంది. సికింద్రాబాద్ నుంచి పూరి, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్ రాజ్ చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి సికింద్రాబాద్‌కు చేరడంతో టూర్ ముగుస్తుంది.

**సందర్శించే ఆలయాలివే:** పూరిలోని జగన్నాథ దేవాలయం, కోణార్క్ లోని సూర్య దేవాలయం, గయలోని విష్ణుపాద ఆలయం, వారణాసిలోని విశ్వనాథ ఆలయం, విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలు, అయోధ్యలోని రామజన్మభూమి, హనుమాన్ గర్హి, ప్రయాగరాజ్ లో త్రివేణి సంగమం.

**ప్యాకేజీ ధరలు:** స్లీపర్ క్లాస్ ప్రయాణం, నాన్ ఏసీ హోటల్ గదిలో డబుల్ షేరింగ్ వసతితో కూడిన ప్యాకేజీకి రూ.16,400. పిల్లలకు (5 నుంచి 11 ఏళ్లు) రూ.15,200.

థర్డ్ ఏసీ ప్రయాణంతో పాటు నాన్ ఏసీ హోటల్ గదిలో డబుల్ షేరింగ్ వసతితో కూడిన ప్యాకేజీకి రూ.25,500. పిల్లలకు (5 నుంచి 11 ఏళ్లు) రూ.24,200.

సెకండ్ ఏసీ క్లాస్ ప్రయాణంతో పాటు ఏసీ హోటల్ గదిలో డబుల్ షేరింగ్ వసతితో కూడిన ప్యాకేజీకి రూ.33,300. పిల్లలకు (5 నుంచి 11 ఏళ్లు) రూ.31,700.

# నిరాటంకంగా 893 రోజుల నుంచి రిలే నిరసన దీక్షలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం 893 రోజులకు చేరుకుంది. బుధవారం నాటి నిరసన కార్యక్రమంలో మల్కాపురం కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్.జ్యోతీశ్వర రావు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను ఏదో విధంగా అమ్మివేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నది. స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలహీన పర్చాలని అన్ని వైపుల నుండి తలుపులు మూసివేస్తోన్నది. కార్మికులకు వేజ్ ఎగ్రిమెంట్ అయి, బోర్డు గవర్నమెంట్ సెక్రటరీ ఆమోదించినా స్టీల్‌మంత్రి ఆమోదించడం లేదు. ఒక ప్రక్క పరిశ్రమకి బొగ్గు సరఫరా చేయటం లేదు. ఆర్థికంగా సహకారం చేయటం లేదు. కార్మికులను హింసిస్తున్నది. ఈ విధంగా అనేక రూపాల్లో కార్మికులు, ఉద్యోగుల మీద భయభ్రాంతులు సృష్టిస్తున్నది. రిటైర్ అయిన ఉద్యోగులు గ్రాట్యూటీ నష్టపోతున్నారు.

బిజెపి ప్రభుత్వం తమ తప్పుడు ఆలోచను విరమించుకొని స్టీల్‌ప్లాంట్‌ని అమ్మడం ఆపకపోతే రేపు జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, దాని మిత్ర పక్షాలను ఓడిరచడానికైనా వెనుకాడమని ప్రభుత్వాన్ని హెచ్చరికంచారు.

# రాష్ట్రమంతటా 45 రోజులపాటు జగనన్న ఆరోగ్య సురక్ష



**విజయనగరం:** సెప్టెంబర్ 15 నుండి రాష్ట్రమంతటా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని 45 రోజుల పాటు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి 4 దశలలో ఈ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో హెల్త్ కాంప్ లు నిర్వహించి అవసరమగు ఆరోగ్య పరీక్షలు చేయడం, మందులు అందించడం, కళ్ళజోళ్ళు ఇవ్వడం, ఆరోగ్య శ్రీ పై అవగాహన కలిగించడం పెద్ద ఎత్తున చేయాలన్నారు.

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఏపీఎస్ ఎంఐడిసి ఎం.డి మురళీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.భాస్కర రావు, డిసిహెచ్ ఎస్ డా. నాగభూషణ రావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ అప్పల రాజు, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ రాజ్ కుమార్, డిఈఓ లింగేశ్వర్ రెడ్డి, డిఎల్డివో నిర్మలా దేవి, డిఐఓ, మున్సిపల్ కమిషనర్లు లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత కోవెలలో చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును జగన్ రెడ్డి ప్రభుత్వం అన్యాయంగా జైలుకి తరలించిందని, చంద్రబాబు నాయుడుకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సంతోషిమాత అమ్మవారి కోవెలలో ప్రత్యేక పూజలు జరిపించారు. పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ అధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబుకు ఎటువంటి హాని కలగకుండా కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుండి బయటపడాలని అమ్మవారి ఆశీర్వాదాన్ని కోరుతూ చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చన చేయించారు. అర్చక స్వాములు కామేశ్వర శర్మ అమ్మవారికి కుంకుమ పూజ చేసి, హారతి ఇచ్చి, ఆరోగ్య ప్రదాయని ఆశీర్వాదాన్ని కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో దాడి వాసు, పీలా రమణారావు, పీలా శ్యామ్, మద్దాల శ్రీనివాసరావు, ఆళ్ల గోవింద, బొడ్డేడ రాజు, మల్ల జగదీష్, సరిసా నాగు, మల్ల సూరిబాబు, వీపు రాజు, దొడ్డి శ్రీనివాసరావు, కొణతాల లక్ష్మి, దాక్షారపు వరలక్ష్మి, బొడ్డేడ భవాని, దాక్షారపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గాజులరేగలో ప్రారంభం కాబోతున్న ప్రభుత్వ వైద్యకళాశాల



**విజయనగరం:** జిల్లా వాసులు ఏళ్లతరబడి కంటున్న కల నేడు సాకారం అవుతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ, ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించనున్నారు. గాజులరేగలో నిర్మించిన ప్రభుత్వ వైద్యకళాశాల భవనాన్ని ముఖ్యమంత్రి జగన్ శుక్రవారం ఉదయం లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న రాజమహేంద్రవరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలను కూడా ఇక్కడినుంచే వర్చువల్ విధానంలో సిఎం ప్రారంభిస్తారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

**దశలవారీగా నిర్మాణం:** విజయనగరం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల లేని లోటు తీరిపోయింది. జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని గాజులరేగ వద్ద సుమారు 70 ఎకరాల సువిశాల స్థలంలో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ కళాశాల ప్రస్తుత జిల్లా కేంద్రాసుపత్రికి సుమారు 4 కిలోమీటర్ల దూరంలో, 26వ నెంబరు జాతీయ రహదారికి కేవలం 0.5 కిలోమీటరు దూరంలో, అందరికీ అందుబాటులో ఉంది. జీవో నెంబరు 33, తేదీ 22.3.21న ద్వారా జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీని నిర్మాణానికి రూ.500 కోట్ల రూపాయలను కేటాయించడంతో బాటు, 2021 మే 31న ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మొదటి దశలో కళాశాల భవనాన్ని నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీనిలో తరగతి గదులను, ముఖ్యమైన ల్యాబ్‌లను, హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రాసుపత్రిని సుమారు రూ.8.6కోట్ల వ్యయంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా అన్ని వసతులతో తీర్చిదిద్దడంతో, విద్యార్థులకు అనుబంధ బోధనా సుపత్రి ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. ఈ కళాశాలకు తొలి ఏడాదికి గాను 150 వైద్య సీట్లు మంజూరు కాగా, ఇప్పటికే సుమారు 114 మంది విద్యార్థులు కళాశాలలో చేరారు. మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశాలు జరుగుతున్నాయి. దాదాపు 117 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించే విధంగా తాత్కాలిక హాస్టల్ భవనాన్ని కూడా సిద్ధం చేశారు.

**అత్యాధునిక వసతులతో కళాశాల**

కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారు. ఇప్పటికే సిద్ధమైన బోధనా కళాశాల భవనంలో డిజిటల్ క్లాస్ రూములను, ఎసి సౌకర్యాలను, అత్యాధునిక సౌండ్, లైటింగ్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఆధునిక పరికరాలతో కూడిన బయో కెమిస్ట్రీ ల్యాబ్, హిస్టాలజీ ల్యాబ్, స్కిల్ ల్యాబ్, లెక్చర్ రూమ్స్‌ను సుమారు రూ.6కోట్ల వ్యయంతో సిద్ధం చేశారు. ఇక్కడ త్వరలో మ్యూజియంను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో, ప్రముఖ నిర్మాణ కంపెనీ నాగార్జున కనస్ట్రక్షన్స్ ద్వారా మూడేళ్లలో ఈ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయాల్సి ఉండగా, 30 నెలల్లో పనులు పూర్తి చేయడానికి ఈ సంస్థ సంకల్పించింది. మొత్తం 70 ఎకరాల సువిశాల స్థలంలో దాదాపు 14లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాలను నిర్మించనున్నారు. ఇప్పటివరకు సుమారు లక్షా, 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాల నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశారు.

**దశలవారీగా నిర్మాణం**

సుమారు 500 పడకలతో ఆసుపత్రి భవనాలు, కళాశాల భవనం, సర్వీస్ బ్లాక్, మొదటి, రెండో సంవత్సర వైద్య విద్యార్థులకోసం బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి గృహాలు, బోధనా సిబ్బందికి నివాస గృహాలు, స్టాఫ్ క్వార్టర్స్, నర్సింగ్ కళాశాల, నర్సుల క్వార్టర్స్, ట్రైనీ నర్సుల కోసం బాల, బాలికలకు వేర్వేరుగా వసతిగృహాలు, మార్చురీ, బయోమెడికల్ వేస్టేజ్ బ్లాక్, సెక్యూరిటీ బ్లాక్, గెస్ట్ హౌస్, ప్రజలు వేచి ఉండేందుకు గానూ ధర్మశాల, అంబులెన్సు షెడ్, డ్రగ్ స్టోర్, కిచెన్ కమ్ డైనింగ్ షెడ్, మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ మొదలగు నిర్మాణాలను దశలవారీగా పూర్తిచేయనున్నారు.

**అందుబాటులో ఆధునిక వైద్య సేవలు**

జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా, ఆధునిక వైద్య సేవలు జిల్లా ప్రజలకు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. మెరుగైన వైద్యం కోసం విశాఖ కెజిహెచ్‌కి వెళ్లాల్సిన అవసరం తప్పింది. బోధనాసుపత్రిలో ఓపి, సర్జరీ, ఫిజియోథెరపీ, బయో కెమిస్ట్రీ, ఫార్మకాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, సెకాలజీ, మైక్రో బయాలజీ, ఇఎన్‌టి, ఆప్తాలజీ, ఎస్‌పిఎం, మెడికల్ సర్జరీ, గైనిక్, పిడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, రేడియాలజీ, డెర్మటాలజీ, సైకియాట్రీ తదితర విభాగాలు ఏర్పాటయ్యాయి. వీటన్నిటికీ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర అత్యున్నత విద్యార్హతలు కలిగిన నిపుణులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నియమించింది. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు తదితర బోధనా సిబ్బంది, ల్యాబ్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆఫీస్ సబార్డినేటర్లు, బయో కెమిస్టులు, స్టోర్ కీపర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండెంట్లు, మెడికో సోషల్ వర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు తదితర బోధనేతర సిబ్బంది భర్తీకి గాను మొత్తం 222 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 150 పోస్టులను భర్తీ చేశారు. మరో 72 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

**ప్రభుత్వ వైద్య కళాశాల వివరాలు : -**

నిర్మించిన స్థలం : గాజులరేగ
విస్తీర్ణం : 70 ఎకరాలు (సర్వే నెం. 1/89)
నిర్మిత ప్రాంతం : 13,77,781 చ.అడుగులు
అంచనా వ్యయం : రూ.500 కోట్లు
పడకల ఏర్పాటు : 500
ఎంబిబిఎస్ సీట్లు : 150
ఇప్పటివరకు చేరిన విద్యార్థుల సంఖ్య : 114
బోధన, బోధనేతర సిబ్బంది : 222
ఇప్పటివరకు భర్తీ చేసిన పోస్టులు : 150
పూర్తి చేసిన భవనాల విస్తీర్ణం : 1,50,000 చ.అడుగులు.

# నలుగురు సభ్యులతో శాలివాహన సంక్షేమ కమిటీ ఏర్పాటు



**విజయనగరం:** జిల్లాలో నలుగురు సభ్యులతో కుమ్మరి, శాలివాహన సంక్షేమ కమిటీ ఏర్పాటైనట్లు ఆ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం వెల్లడించారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటయ్యే అధికారిక కమిటీలో అధికారులతో పాటు, గుర్ల మండలం కోటగండ్రేడుకు చెందిన ఉబ్బిశెట్టి అప్పలస్వామి, లక్కవరపు కోట మండలం రంగరాయ పురంకు చెందిన స్వయంబారకు కనకారావు, విజయనగరంలోని దాసన్నపేటకు చెందిన దొండిగల్లు పాపారావు, గజపతినగరం మండలం లోగిశకు చెందిన అరటి లక్ష్మిలను సభ్యులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నియమించినట్లు తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఏపి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలివాహన కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. జిల్లాస్థాయి కుమ్మరి, శాలివాహన కమిటీని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేదోడు పథకం కుండలు తయారుచేసే వారికి కూడా వర్తింప చేయాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి కోరామని, త్వరలోనే కుమ్మరి వృత్తివారికి కూడా ఈ పథకం కింద రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందన్నారు.

కవయిత్రి మొల్ల జయంతిని మార్చి 13వ తేదీన ప్రభుత్వ వేడుకగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని చెప్పారు. కవయిత్రి మొల్లపై తితిదే రూపొందించిన పుస్తకం త్వరలోనే విడుదల కానుందని వెల్లడించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో మట్టితో చేసిన టీ కప్పులనే వినియోగించేలా ఆదేశాలు జారీచేశారని తెలిపారు. కార్పొరేషన్ ఛైర్మన్ వెంట జిల్లా బి.సి.సంక్షేమాధికారి యశోధన రావు, బి.సి.కార్పొరేషన్ ఇ.డి. జి.పెంటోజీ రావు కలెక్టర్‌ను కలిశారు.

# హుకుంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా వంతాల రామకృష్ణ

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** బుధవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్‌పర్సన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అరకువ్యాలీ నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి, హుకుంపేట మండలము, తడిగిరి పంచాయతీ, కొండ చీడిపుట్టు గ్రామానికి చెందిన వంతాల రామకృష్ణ (తండ్రి లేటు బిమన్న)కి హుకుంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి కృషి చేయాలని, జిల్లా నాయకులకు మరియు మండల నాయకులకు కార్యకర్తలకు కలుపుకొని పూర్వ వైభవానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అరకువేలి నియోజకవర్గ ఇన్చార్జి పాచి పెంట శాంతకుమారి సలహా సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాచిపెంట శాంతకుమారి హుకుంపేట మండల మీడియాకు ప్రకటన ద్వారా తెలియజేశారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

# పరవాడపాలెంలో త్వరలో రోడ్ల నిర్మాణం : అమర్నాథ్





**కశింకోట, (విశాఖ సమాచారమ్):** పరవాడ పాలెం గ్రామంలో త్వరలో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. కసింకోట మండలం పరవాడ పాలెం గ్రామంలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను అందజేశారు. అలాగే స్థానికులు కొంతమంది వ్యక్తిగత సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించా ల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే ఈ గ్రామంలో రోడ్లు లేకపోవడంతో తమ చాలా ఇబ్బంది పడుతున్నామని స్థాని కులు మంత్రి దృష్టికి తీసుకురాగా, త్వరలోనే గ్రామం మొత్తం మీద పూర్తి స్థాయిలో రోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాగా ఈ గ్రామంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులను మంత్రి అమర్నాథ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో పల్లెలు ప్రగతి బాట పట్టాయని, ఇప్పటివరకు గ్రామాలలో చాలావరకు సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాము గ్రామాలకు వెళుతున్నప్పుడు స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అమర్నాథ్ వెల్లడించారు. గ్రామాలలో కనీస వసతుల నిర్మాణానికి ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు నిధులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారని, గత ప్రభుత్వాలేవి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నందు వల్లనే ప్రజా ప్రతినిధులు ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని, ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మడం లేదని మంత్రి అమర్నాథ్ అన్నారు. ప్రజాహితం కోరుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, ఆయన తిరిగి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ ను సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దుతారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్న ఆర్థిక ఆసరాతో పేదరికం చాలావరకు తగ్గిందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు మంజూరు చేయడంతో పాటు, ఉపాధి కల్పనలో కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పలువురు జీవితాలలో వెలుగులు నింపాయని మంత్రి అమర్నాథ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నాయ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీనివాస రావు, వైస్ ఎంపీపీలు నమ్మి మీనా, పెంటకోట జ్యోతి , సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా లలితా సహస్ర నామం హోమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి సత్యనారాయణ పురం కళ్యాణగిరి పై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆలయ కమిటీ నిర్వహించిన కోటి కుంకుమార్చన ముగింపు సందర్భంగా లలితా సహస్రనామం హోమం పూర్ణాహుతి ప్రధాన అర్చకులు రేజేటి ధర్మాచార్యులు, ప్రసన్న సీతారామాచార్యులు, రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. అమ్మవారి మూల విరాట్ కు ఉదయమే బ్రాహ్మీ ముహూర్తంలో పంచామృత లలితా సహస్రనామార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు యడ్ల త్రినాధరావు, ధర్మకర్త బోయిన రమణాజీ, లక్కరాజప్పారావు, కోశాధికారి పోతల రమణ, రాయపరెడ్డి రామచంద్రరావు, మల్ల బోగలింగం తదితరులు పాల్గొని అమ్మవారికి పూజలు జరిపారు. అమ్మవారి అన్నపూర్ణ భవనమందు భక్తులందరూ అన్న ప్రసాదం స్వీకరించారు.

# కేవీ సత్యనారాయణకు 'వైశాఖీ" జీవనసాఫల్య పురస్కారం


కె.వి.సత్యనారాయణ


కె.వి.రమణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సందడి మొదలైంది. విశాఖ సాంస్కృతిక చరిత్రలో కలికితురాయి అఖిలభారత శాస్త్రీయ నృత్యోత్సవం. ఓ పక్క ముమ్మరంగా ఉత్సవ నిర్వహణ ఏర్పట్లు చకచకా సాగుతుంటే ఇంకోపక్క నాట్య కళాకారులు, సాంకేతిక నిపుణుల రాక, రేయింబవళ్లూ నిర్వాహకుల కసరత్తూ తారస్థాయికి చేరుకుంది. పేరెన్నికగన్న వైశాఖీ నృత్యోత్సవ్-2023 సందర్భంగా 15, 16, 17 తేదీలలో నాట్యరంగ నిష్ణాతులకిచ్చే వివిధ పురస్కారాల తుది జాబితా బుధవారం నిర్వాహకులు విడుదల చేశారు. నిపుణుల కమిటీ ఖరారు చేసిన జాబితా ప్రకారం ఫెస్టివల్ డైరెక్టర్ బి.ఆర్. విక్రమ్ కుమార్(గౌడ్) అందించిన వివరాలిలా ఉన్నాయి.

క్లాసికల్ మాస్ట్రోగా అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కూచిపూడి, జానపద నాట్య నిపుణులు, కొరియోగ్రాఫర్ కళారత్న కేవీ సత్యనారాయణ (ఆంధ్రప్రదేశ్)ను వైశాఖి జీవన సాఫల్య పురస్కారంతో సత్కారించడం జరుగుతుంది.

డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం, గత 25 సంవత్సరాలుగా కూచిపూడి నాట్యం నేర్పుతున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుండి కూచిపూడి నాట్యంలో పీహెచ్డీ చేసారు. అతని విద్యార్థులలో 200 మందికి పైగా ఇప్పుడు కళారూపాన్ని బోధిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కళారూపాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చిన ఘనత కాజా వెంకట సుబ్రహ్మణ్యంకి దక్కుతుంది. కాజా వెంకట సుబ్రహ్మణ్యం నాట్య ప్రావీణ్యంతో పాటు సంగీతం, మృదంగం, నట్టువాంగం, సాహిత్యం వంటివాటిలో ప్రావీణ్యం సంపాదించారు. కాజ కూచిపూడి సేవలకు గుర్తింపుగా వైశాఖి ఎక్సెలెన్స్ అవార్డుతో సత్కారస్తున్నారు.

కన్నం వెంకట రమణారావు కూచిపూడి కళాక్షేత్ర విశాఖపట్నంలో సీనియర్ విద్యార్థి మరియు హెచ్ఆర్ విభాగాధిపతి. విశాఖపట్నంలో అనేక నృత్య కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాల నుండి నిర్వహిస్తూ మంచి ఆర్గనైజర్‌గా గుర్తింపు పొందారు. రమణారావుకి అయన సేవలకు గుర్తింపుగా వైశాకి ఎక్సెలెన్స్ అవార్డుతో సత్కారస్తున్నారు.

శ్రావణి తెన్నేటి యూఏఈ దుబాయ్‌లో నివసిస్తూ పిన్న వయసులోనే కూచిపూడి నాట్యం నేర్చుకున్న ఆమె అనేక వందల ప్రదర్శనలు వివిధ దేశాలలో ఇచ్చింది. కూచిపూడిలో ఆమె ప్రయాణంలో విజయ శంకర్ గురు వేందాంతం రామలింగ శాస్త్రి గారు మరియు పసుమర్త శ్రీనివాస శర్మ వంటి ప్రముఖ గురువుల మార్గదర్శకత్వంలో సర్టిఫికేట్ మరియు డిప్లొమా ప్రోగ్రామ్‌లను పూర్తి చేశారు. సంవత్సరాలుగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్ మరియు భారతదేశం అంతటా ఆమె ప్రదర్శనలతో అనేక వేదికలను అలంకరించింది. ఈ కళాత్మక ప్రయాణంలో, కూచిపూడి నృత్య ప్రపంచానికి ఆమె చేసిన కృషికి అవార్డులు మరియు గుర్తింపులతో ఆమెను సత్కరించారు. ఈ వైశాకి నృత్యోత్సవంలో శ్రావణికి వైశాకి జాతీయ యువ పురస్కారం తో సత్కరస్తున్నారు.

తేజశ్రీ బత్తిన 6వ ఏట నుండి కూచిపూడి నృత్యంను కే.వి.లక్ష్మి గారి వద్ద నేర్చుకుంటు పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుండి కూచిపూడి నాట్యంలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసింది. భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుండి సీనియర్ స్కాలర్‌షిప్ పొంది దేశ నలుమూలలు అనేక ప్రదర్శనలు ఇచ్చిన తేజశ్రీకి వైశాఖి జాతీయ యువ పురస్కారం అందచేస్తున్నారు.




# ప్రొఫెసర్ ఎల్. రాధాకృష్ణకు ఏయు ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్‌లో పని చేస్తున్న ప్రొఫెసర్ ఎల్. రాధాకృష్ణ సోమవారం అకాల మరణానికి చింతిస్తూ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో సంతాప సభను పీటర్ డ్రక్కర్ సెమినార్ హాల్లో బుధవారం ఏర్పాటు చేశారు. మొదటిగా ప్రొఫెసర్ ఎల్.రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేస్తూ పుష్పగుచ్చాలను ఉంచుతూ అంజలి ఘటించారు. ఈ సంతాప సభకు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ జాలాది రవి అధ్యక్షత వహించి ప్రొఫెసర్ ఎల్.రాధాకృష్ణ తన మొట్టమొదటి బ్యాచ్ స్టూడెంట్ అని 1993-1995వ సంవత్సరంలో M.Com కోర్స్‌ను పూర్తి చేసుకుని 1999లో మిస్సెస్ AVN కాలేజీలో కామర్స్ అధ్యాపకులుగా చేరిన దగ్గర నుంచి తన విధులను బాధ్యతలను చాలా సక్రమంగా నిర్వహిస్తూ వచ్చాడని తదుపరి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్, పీవీజిడి ప్రసాద్ రెడ్డి గారు ఆశీస్సులతో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిప్యూటేషన్ పై 2020 సంవత్సరంలో వచ్చి తాను చదువుకున్న డిపార్ట్మెంట్లోనే అధ్యాపకులుగా పనిచేస్తూ అంకితభావంతో అధ్యాపకులతోనూ విద్యార్థుల తోనూ కలసి మెలిసి నవ్వుతూ ఉంటూ తన బాధ్యతలను నిర్వహించేవాడని తెలియజేశారు, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కె.కృష్ణమోహన్ అవుట్ ఆఫ్ స్టేషన్లో ఉండటం వల్ల ఫోన్లో తన సంతాప మెసేజ్‌ని పంపించి సభకు అందజేశారు. ఈ కార్యక్రమానికి నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ బాలమోహన్ దాస్ హాజరై సంతాపం తెలియజేస్తూ ప్రొఫెసర్ ఎల్ రాధాకృష్ణను విద్యార్థిగా గుర్తు చేసుకుని రాధాకృష్ణ ఏబీఎన్ కళాశాల అధ్యాపక ఉద్యోగానికి ఇంటర్వ్యూకి హాజరైనప్పుడు ఆ ఇంటర్వ్యూ బోర్డులో నేను సబ్జెక్ట్ ఎక్స్పెర్ట్‌గా ఉన్నానని తను చాలా బాగా విద్యార్థులకు పాఠాలను బోధించేవారు అని గుర్తు చేసుకున్నారు అదేవిధంగా మాజీ ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రొఫెసర్ జి. సత్యనారాయణ, రాధాకృష్ణ గురించి మాట్లాడుతూ తన పరిశోధన నా గైడెన్స్ లోనే పూర్తి అయినదని, విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతమైన పాడేరుకు మరో 70 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి అతి కుగ్రామమైన ముంచింగ్ పుట్ అనే గ్రామం నుంచి ఈ స్థాయికి ఎదగటం అతని యొక్క ఆదర్శాలు, వ్యక్తిగత క్రమశిక్షణ, కష్టపడే తత్వమని, ఎంతో మంచి భవిష్యత్తు ఉన్నటువంటి రాధాకృష్ణ ఇలా జరగటం చాలా దురదృష్టకరమని తన కుటుంబాన్ని యూనివర్సిటీ యాజమాన్యం ఆదుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రస్తుత ప్రిన్సిపాల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రొఫెసర్ ఎ.నరసింహారావు మాట్లాడుతూ డిప్యూటేషన్ పై డిపార్ట్మెంట్‌కు వచ్చిన దగ్గర నుండి రాధాకృష్ణ మీద విద్యార్థుల యొక్క అభిప్రాయం చాలా బాగా ఉన్నదని చిన్న వయసులోనే ఇలా జరగటం చాలా విచారకరమని అతని ఆత్మకు శాంతి కలిగి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ఇవ్వాలని తెలియజేశారు.

అదే విధంగా మాజీ హెడ్, ప్రొఫెసర్ పి.విశ్వనాథ్, ఎం హెచ్ ఆర్ ఎం కోర్స్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బి. మోహన వెంకటరమణ, హిస్టరీ అండ్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ మధుసూదన్ రావు, ఎకనామిక్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పుల్లారావు డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు ప్రభాకర్, డా. కె వి రమణ మూర్తి, డా. బి. సుబ్బయ్య, మిగిలిన అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అందరూ వారి సంతాపాన్ని తెలియజేసి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని ప్రొఫెసర్ రాధాకృష్ణకు ఘన నివాళి అర్పించారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776